# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 4 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 19




## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు




2 లో



పాల్గొన్న ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నేతలు

తెలంగాణ కేంద్ర మంత్రులు చవటలు... దద్దమ్మలు

నల్ల బ్యాడ్జిలు ధరించి కేంద్ర ప్రభుత్వం పై ఫైర్



# కేంద్రంపై కాంగ్రెస్ ఫైర్



## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 03: కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు మొండిచేయి చూపారని, బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని పేర్కొంటు ఏఐసిసి, టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నల్ల బ్యాడ్జిలు ధరించి కేంద్ర ప్రభుత్వం పై ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన నిరసన మిగతా 2లో..

## సమయపాలన పాటించని మండల పరిషత్ సిబ్బంది

మండలం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు నిర్లక్ష్యం వీడని సిబ్బంది

సమయపాలన పాటించకున్న

రిజిస్టర్ లో పూర్తి రోజు హాజరైనట్టు సంతకాలు

చుట్టపు చూపులా వచ్చి పోయే సిబ్బంది మరి కొందరు

7 లో





## పల్లె దవాఖాన నిరుపయోగం

- ముస్తాబు చేశారు ముహూర్తాలు లేవా....?
- ప్రారంభం కాదు ప్రజలకు వైద్యం అందదు....!
- ప్రభుత్వ డబ్బులు డుమ్మా • గ్రామీణులకు అందని వైద్యం
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా....? ప్రభుత్వ నిర్లక్ష్యమా....?
- నిర్లక్ష్యాన్ని క్యాష్ చేసుకుంటున్న జిల్లా, మండల వైద్య శాఖ అధికారులు..!
- మొండ్రాయి గ్రామ ఆరోగ్య ఉపకేంద్రం
- ప్రారంభోత్సవానికి నోచుకోక వైద్య సేవలలో ప్రభుత్వానికి మచ్చ
- కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపితే నే గ్రామం ఆరోగ్యం

2 లో

## బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా గంట రవికుమార్

## బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా కొలును సంతోష్ రెడ్డి

7 లో



## జన హృదయురాలుకు జన్మదిన వేడుకలు

తొర్రూర్ ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి 28వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈ వేడుకలలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజక వర్గం లో ఎన్నో ఏళ్ల నుండి అభివృద్ధికి నోచుకోని సమయంలో పాలకుర్తి నియోజకవర్గం లో అడుగుపెట్టి చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలుపొంది పలు సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అన్ని వర్గాల ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సేవలు ప్రశంసనీయమన్నారు. ఇలాంటి యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే ఈ ప్రాంతంలో ఉండడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్యం అన్నారు. భవిష్యత్తులో మరెన్నో జన్మ దిన వేడుకలు జరుపుకొని పాలకుర్తి ప్రజల కు నిరంతరం ఆమె సేవలు అందిస్తూ ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ టౌన్ పార్టీ అధ్యక్షులు సోమరాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గంజి విజయపాల్ రెడ్డి దేవేందర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదగాని సోమయ్య ముఖ్య నాయకులు అభిమానులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా...

### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# నిరసన కార్యక్రమాలు

మొదటి పేజీ తరువాయి..

కార్యక్రమాలలో ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జనగామలో కడియం శ్రీహరి, శాయంపేటలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఐనవోలు లో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, హనుమకొండ జిల్లా కేంద్రంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ కేంద్ర మంత్రులు చవటలు... దద్దమ్మలు తెలంగాణ పౌరుషం ఉంటే తెలంగాణ కు నిధులు తీసుక రావాలని లేదంటే బీజేపి ఎంపిలు , మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రానికి దేశంలోనే అత్యధిక నిధులు తెలంగాణ నుండే వస్తున్నాయని తెలంగాణ దేశంలో లేదా? తెలంగాణ లో ఉన్నది మనుషులు కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ లో రైల్వే కోచ్ ఫ్యాక్టరి, స్టీల్ ఫ్యాక్టరి, రీజినల్ రింగ్ రోడ్డు , సెంట్రల్ యూనివర్సిటి, ట్రిపుల్ ఐటి వంటి అనేక విజ్ఞప్తులు చేసిన ఏ ఒక్కటి పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం



దేశంలో లేదా తెలంగాణ ప్రజలు పన్నులు కట్టడం లేదా దేశంలోనే అత్యధిక జిడిపి , అత్యధిక జీఎస్టీ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని ప్రజలకు తెలిపేందుకే కాంగ్రెస్ పార్టీ రోడ్డు ఎక్కిందని వారు తెలిపారు.









# పల్లె దవాఖాన నిరుపయోగం

సంగెం / ఫిబ్రవరి 03 (మేజర్ న్యూస్ సూర్య): పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కొండంత భరోసా కలిపిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చింది. కానీ కొన్ని గ్రామాల్లో కొత్త ప్రాథమిక ఆరోగ్య భవనాలు నిరుపయోగంగా ఉంటూ ప్రారంభోత్సవానికి నోచుకోక అలాగే ఉంటున్నాయి. ఇదే సంఘటన వరంగల్ జిల్లా సంగెం మండలంలోని మొండ్రాయి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర కొత్త భవనం నిరుపయోగంగా ఉంటుంది. దీనిని ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ముస్తాబు చేశారు కానీ ప్రారంభోత్సవానికి నోచుకోలేక పోతుంది. గత ప్రభుత్వం నిధులు రాలేకనా కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అంటున్న గ్రామ ప్రజలు. పట్టణాలతో సమానంగా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవ అందించాలన్న సదుద్దేశంతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు, పల్లె దవాఖానాలను ఏర్పాటుచేసి రోగులకు మెరుగైన వైద్య సేవల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకాన్ని పెంపొందించే బృహత్తర చర్యలు తీసుకువచ్చిన వైద్యం కోసం చుట్టుపక్కల గ్రామలు గొల్లపల్లె,ముమ్మిడివరం, నార్లవాయి,నల్లబెల్లి, బాలు నాయక్ తండా ప్రజలు వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారు . మౌలిక సదుపాయాలు, సరిపడ వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేస్తూ లక్షల రూపంలో నెలసరిగా ఒక్కొక్క పీహెచ్సీకి కోట్లలో ప్రజాధనాన్ని అందజేస్తున్నారు. అయితే పేద ప్రజలు వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రికి వస్తే ఇక్కడ ప్రారంభం కాక తాళం వేసి ఉండగా వారికి ప్రైవేటు ఆసుపత్రులే దిక్కు అన్నట్టు వ్యవహరిస్తూ పట్టించుకునేవారు కరువైపోయారు, పల్లె దావఖాన గురించి ఎంతమంది ప్రజలు కాంట్రాక్టర్ ను అడిగినా కూడా పట్టించుకోవడం లేదు. వైద్యులు రోగులకు ఒక ప్రైవేటు భవనంలో 3 సంవత్సరాల నుండి వైద్యం అందిస్తున్నారు. గ్రామీణ వైద్య డాక్టరు శివరాజు, ఏఎన్ఎం నిర్మల జ్యోతి, ఆశా వర్కర్లుకు రోజురోజు కు వైద్యం చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు.పల్లెదవాఖానా నిర్వాహణపై సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువైందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన సంబంధిత ప్రభుత్వ అధికారులు తూతు మంత్రంగా తనిఖీలు చేస్తున్నారు. 12 రకాల వైద్యసేవలు అందుతాయన్న విషయం ఆయా గ్రామాల ప్రజలకు తెలియాలంటే గ్రామంలో ఉప కేంద్రం ఉండాలి. పల్లెదవాఖానాలపై ప్రజలకు అవగాహన కల్పించక పోవడం వాటి నిర్వాహణపై జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని, దీంతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని ప్రజలుఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వైద్య సేవల కోసం వచ్చిన రోగులు దవాఖాన మూసి ఉండడంతో వైద్య సేవలు అందకుండానే తిరిగి వెనక్కి వెళ్లిపోయారు. కాంట్రాక్టర్ పై స్థానికులు మండి పడుతున్నారు.

### అందించాల్సిన వైద్యసేవలివే..

గర్భిణులు, పిల్లలకు బుధ, శనివారాల్లో వైద్యాధికారి పరీక్షలు నిర్వహించి అవసరమైన టీకాలు వేయాలి. కేన్సర్, మధుమేహం, రక్తపోటు బాధితులకు ఇక్కడే పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వాల్సి ఉంది. నవజాత శిశువులకు, కౌమార దశ పిల్లలకు, వృద్ధులకు ప్రత్యేక సేవలు అందించాల్సి ఉంది. పల్లె దవాఖానా పరిధిలోని కుటుంబ నియంత్రణ పాటించేలా అవగాహన కల్పించాలి. చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు, కంటి సమస్యలకు పరీక్షలు, చికిత్స అందించే ఏర్పాటు చేయాల్సి ఉంటుంది మానసిక ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించి వారి స్థితిని బట్టి సంబంధిత ఆస్పత్రికి సిఫార్సు చేస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలు, అమలు చేయాల్సి ఉంటుంది.ఉప కేంద్రంలో ఏఎన్ఎం, ప్రతి వెయ్యి జనాభాకు ఒక ఆశావర్కర్ చొప్పున ఉండి ప్రభుత్వ వైద్య సేవలను, పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఉపకేంద్రం లేక ఇబ్బంది పడుతున్న ఏఎన్ఎం ఆశా వర్కర్లు.వ్యాక్సిన్లు, అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు ప్రాథ మిక ఆరోగ్య ఉప కేంద్రముకు తీసుకువెళ్దాం అనుకున్న ప్రారంభం గాక ఇబ్బందులు పడుతున్నారు గ్రామ ప్రజలు.గర్భిణుల వివరాలు సేకరించడం, వారికి అవసరమైనప్పుడు సహాయ సహకారాలందించడం, మండల ఆసుపత్రికి తీసుకువెళ్లడం లాంటి పనులు ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు చేస్తున్నారు. గ్రామంలో కొద్ది సంవత్సరాల క్రితం సెకండ్ ఏఎన్ఎం ను వేరే గ్రామానికి మార్చడం వల్ల కొన్ని గ్రామాలకు వైద్య సేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు . ఏఎన్ఎం, ఆశ వర్కర్ల కొరత ఉన్నందువల్ల ఇబ్బందులు పడుతున్నారని అలాగే ఉప కేంద్రం లేని కారణంగా వివిధ రోగాల బారిన పడిన సందర్భంలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్ఎంపీలను, పీఎంపీలను ఆశ్రయించాల్సి వస్తున్నది. వైద్య సేవలు అంతంత మాత్రంగానే ఉండడంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తున్నది. ప్రజలు ఏఎన్ఎం ను అడిగినా కూడా గ్రామంలో ఉప కేంద్రం సరిగ్గా లేదని మాకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని వైద్యం అందించాలంటే భవనం లేక మహిళలకు గర్భిణీలకు చిన్నపిల్లలకు వ్యాక్సిన్లు వేయాలన్న పరీక్షలు చేయాలన్న గదులు లేక అనేక ఇబ్బందులతో వైద్యం అందిస్తున్నామన్నారు.



### ప్రభుత్వం పట్టించుకోవాలి...!

గ్రామీణులకు మెరుగైన వైద్యసేవలు అందించే దిశగా జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ ద్వారా అరోగ్య ఉప కేంద్రాలను పల్లె దవాఖానాలుగా తీర్చిదిద్దే ప్రక్రియ మొదలైన కూడా ఉప కేంద్రాల్లో ఏఎన్ఎం స్థాయిలోనే వైద్య సేవలు అందుతున్నాయి ప్రస్తుతం ఒక ఎంబీబీఎస్ డాక్టర్, స్టాఫ్ నర్సు, ఏఎన్ఎంలను నియమించి వైద్య సేవలు అందించడానికి నిర్ణయించారు. కానీ వైద్యులు ముందుకు రాకపోవడం గమనార్హం. జిల్లాలో 89 ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా సేవలు అందుతుండగా వీటిలో మొదటి విడతగా 35 కేంద్రాలను దవాఖానాలుగా తీర్చిదిద్దడానికి భవన నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి ఒక్కో భవన నిర్మాణానికి రూ.16 లక్షల చొప్పున రూ.5.60 కోట్లు మంజూరు చేశారు. పల్లె దవాఖానాలు అందుబాటులోకి వచ్చాయి కానీ ఉపయోగం లేకపోయాయి. కొంతమంది కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఇలా జరుగుతున్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారు ఇకనైనా ప్రభుత్వం మేలుకొని దేనిని దృష్టిలో ఉంచుకొని ఉప కేంద్రాన్ని ప్రారంభించాలని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని పలు గ్రామాల నుండి వచ్చిన రోగులకు వైద్యం అందించేలా ప్రభుత్వ నిర్ణయం తీసుకోవాలని చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# కోటగుళ్లలో ఘనంగా వసంత పంచమి పూజలు

## భారీగా తరలివచ్చిన భక్తులు

## స్వామివారికి ప్రత్యేక అలంకరణ



గణపురం,ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి





వచ్చిన భక్తులు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం గణపేశ్వరుడు, నందీశ్వరుడిని భవాని మాతను పట్టు వస్త్రాలతో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. పూజ కార్యక్రమాల అనంతరం భక్తులకు ఆలయ అర్చకులు నాగరాజు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

# ఉత్తమ 108 పైలెట్ గా పైడాకుల సంపత్

## అవార్డును అందజేసిన జిల్లా మేనేజర్ నరేష్




మల్హర్, ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన 108 పైలెట్ పైడాకుల సంపత్ కు ఉత్తమ 108 పైలెట్ గా అవార్డు లభించింది. మహాముత్తారం మండలంలో ఉన్న 108 అంబులెన్స్ లో పైలెట్స్ గా పని చేసిన పైడాకుల సంపత్ తో పాటు వేముల స్వామిలకు ఈ అవార్డును సోమవారం 108 జిల్లా మేనేజర్ మేరుగు నరేష్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. 108 లో అత్యవసర సేవలు అందించడమే కాకుండా వేహికిల్ మెంటనేన్స్ చూసుకుంటు బెస్ట్ కెఎంపిఎల్ ను గత ఆరు నెలలుగా రిపోరట్స్ ప్రకారం ఎన్నో అత్యవసర సేవలు అందిస్తూ అత్యుత్తమ కెఎంపిఎల్ తీసుకువచ్చినందుకు గాను ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ గుర్తించి స్టార్ అవార్డుతో పాటు ప్రశాంస ప్రత్రాలను అందజేసినట్లు జిల్లా మేనేజర్ నరేష్ తెలిపారు. తాడిచర్ల గ్రామానికి చెందిన పైలెట్ పైడాకుల సంపత్ కు బెస్ట్ అవార్డు రావడం పట్ల స్నేహితులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలుపుతూ ప్రస్తుతం పని చేస్తున్న సొంత మండలమైన మల్హర్రావు మండలంలో కూడా ఇలాంటి అత్యవసర సేవలు అందించి భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

# ఎలుకుర్తి హవేలీలో ఘనంగా వసంత పంచమి



గీసుగొండ ఫిబ్రవరి 3 (సూర్య): మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం సరస్వతి మాతకు పూజ నిర్వహించి, పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భాస్కరాచారి, గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతులు ప్రదర్శన జయప్రదం చేయండి



## పిలుపునిచ్చిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నరేష్ మాదిగ

## హలో మాదిగ చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

మల్హర్, ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ సూర్య :ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 07 న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్ లో తల పెట్టిన లక్ష డప్పులు వేల గొంతులు మహ ప్రదర్శన ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల, రుద్రారం నాచారం తదితర గ్రామాల్లో హలో మాదిగ చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లక్ష డప్పులు వేల గొంతులు ప్రదర్శన కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి స్వచ్ఛందంగా వందలాది మాదిగలు సంకన డప్పు వేసుకుని హైదరాబాద్ కు తరలి వచ్చి మాదిగల గుండె చప్పుడు వినిపించేలా ధరణి దద్దరిల్లేలా మహ ప్రదర్శన నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంతెన సమ్మయ్య మాదిగ, ధరావత్ రవి, గాజు శ్రీనివాస్, బండారి చిన్న ముత్తయ్య, ఆకుల సమ్మయ్య, పోలవేణి భాస్కర్, ఇస్నపు శంకర్, కన్నూరి అశోక్, దుగ్యాల సంపత్ ఇస్నపు అనీల్, అంజీ పాల్గొన్నారు.

# ప్రొబెల్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

## పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

గణపురం రూరల్ ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ సూర్య: వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రొబెల్ మోడల్ హైస్కూల్ లో సోమవారం ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గోవర్ధన వేణుగోపాలచార్యులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని వారి తల్లిదండ్రుల






సమక్షంలో నిర్వహించారు. సరస్వతి దేవి పూజ అనంతరం నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని నూతన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్, డైరెక్టర్ లు ల్యాదల్ల యాదగిరి గౌడ్ సుంకరి జగన్ రెడ్డి, పబ్బా శంకర్ గౌడ్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు అద్భుతమైన అవకాశం

**టాస్క్ రీజినల్ సెంటర్లో నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ అవకాశం**

**సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు**

ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్): జిల్లాలోని యువతకు ఉద్యోగానికి కావలసిన నైపుణ్యాలను పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు టాస్క్ రీజినల్ సెంటర్ లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, పి.జి. విద్యార్థులకు శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టాస్క్ రీజినల్ సెంటర్ కార్యాలయంలో శిక్షణా తరగతులు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతలో ప్రతిభ నైపుణ్యాలు పెంపొందించడానికి టాస్క్ ద్వారా శిక్షణ, ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నారని అన్నారు. టెక్నికల్ శిక్షణలో భాగంగా జావా ప్రోగ్రామింగ్, వెబ్ డెవలప్మెంట్, పైథాన్ ప్రోగ్రా





మింగ్, డేటాబేస్ అప్లికేషన్స్, సి ప్రోగ్రామింగ్, డేటా స్ట్రక్చర్స్, అల్గోరిథమ్స్, సూడో కోడ్, ఫుల్ స్టాక్ అప్లికేషన్స్ మొదలగు కోర్స్ లలో ఉద్యోగ మెళకువలు నేర్పించడం జరుగుతుందని తెలిపారు.అలాగే బ్యాంకింగ్ పోటీ పరీక్షలకు (పిఓ క్లర్క్, స్పెషల్ లిస్ట్ ఆఫీసర్స్) అనగా ఐ.బి.పి.ఎస్. నోటిఫికేషన్స్, ఎస్బిఐ రూరల్ బ్యాంక్స్, కో-కోపెరేటివ్ బ్యాంక్స్ నోటిఫికేషన్స్ కి సంబంధించిన శిక్షణ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సోమవారం మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకోవాలని యువతను కోరారు. టాస్క్ రీజినల్ సెంటర్ ద్వారా శిక్షణ తరగతులు కోర్సులకు సంబంధించి పూర్తి వివరాలకు 9618449360 నెంబర్ ను సంప్రదించాలని కోరారు. ఈ శిక్షణా తరగతులు హాజరు అయిన వారికి టాస్క్ ద్వారా జాబ్ మేల నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు సవీన్ రెడ్డి టాస్క్ రీజినల్ సెంటర్ హెడ్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించు కొని మంచి జాబ్స్ తెచ్చుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని సుధీర్ క్లస్టర్ మేనేజర్ తెలిపారు.



## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**బల్దియా ప్రధాన కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం**

**ప్రజల నుండి వినతుల స్వీకరణ**



వరంగల్ టౌన్, ఫిబ్రవరి03, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీ డబ్ల్యూ ఎం సి ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ప్రజావాణిలో ఇంజనీరింగ్ 12,హెల్త్, సానిటేషన్ 9,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)08టౌన్ ప్లానింగ్ 30,మంచినీటి సరఫరా04, హార్టికల్చర్ 01 తో కలిపి మొత్తం 64 ఆర్జీలు వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, హెచ్ ఓ రమేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు మాతృవియోగం

**పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**వివిధ పార్టీ నాయకులు**

జఫర్ గడ్, ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి తన సొంత గ్రామం మండలంలోని ఉప్పుగల్ లో వెంకటమ్మ సోమవారం మృతి చెందడంతో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి రమేష్ ను పరామర్శించి మృతదేహం పై పూలమాలయసి నివాళులర్పించారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు రావు పద్మ రెడ్డి, జనగామ జిల్లా మాజీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాలు ఎల్లయ్య తోపాటు పలువు మండల నాయకులు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ఆరు రమేష్ ను పరామర్శించి వెంకటమ్మ పార్థివ దేహం పై పూలమాలచిన వాళ్ళు అర్పించారు.



# ములుగు జిల్లా టీజీవో డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ**

ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ములుగు జిల్లా కలెక్టర్ చీఫ్ గెస్ట్ గా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమమునకు టీజీవో సంఘ నాయకులు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరైనారు డైరీ ఆవిష్కరణ సందర్భంగా జిల్లా మెజిస్ట్రేట్ దివాకర టిఎస్ మాట్లాడుతూ టీజీవో సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా యొక్క అభివృద్ధిలో గొప్ప పాత్ర పోషిస్తున్నారు అని అధికారులను ప్రశంసించారు జరగబోయే ఎలక్షన్లలో ఎలాంటి లోపాలు లేకుండా మరింత కష్టపడి పని చేయాలని రాష్ట్రంలోనే ములుగు జిల్లాకు






ప్రత్యేక పేరు తీసుకురావాలని అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. టీజీవో జిల్లా అధ్యక్షులు ఏం సంపత్ రావు మాట్లాడుతూ టీజీవో ఐకమత్యంగా ఉండాలని అద్భుతమైన పనితీరును కనబరుస్తూ మనకంటూ ఒక ప్రత్యేకత చాటుకోవాలని సూచించారు త్వరలోనే టీజీవో సొంతభవనానికి శంకుస్థాపన ఉంటుందని తెలియజేశారు పీజీవ సంఘము యొక్క బలుపేతానికి ప్రతి ఒక్కరూ ముందుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల జీవన్ కుమార్ సహాధ్యక్షులు ఆర్ రామకృష్ణ కోశాధికారి ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కే కొమురయ్య, బి శ్రీనివాస్, కె శిరీష, ఎం రాజు, ఎస్ వెంకటరమణ, దేవరాజ్, జితేందర్ రెడ్డి, శైలజ, యశ్వంత్, శంకర్, శ్రీకాంత్, బాలయ్య, నరసింహ, సారంగపాణి, రఫీక్, రహీం, రాజ్ కుమార్, రాజేశ్వరరావు, రహీం అహ్మద్, రంజిత్, దేవేందర్ రావు, రాజు, మాధవి శీతల్, విద్యాసాగర్ అధికారులు పాల్గొన్నారు

## విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలలో ఉండేలా

# ఉపాధ్యాయులు కృషి చేయాలి



### విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ సూర్య: పీఎంశ్రీ పథకం ద్వారా ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో పీఎం శ్రీ పథకం క్రింద జిల్లాలో ఎంపికైన 16 ప్రభుత్వ పాఠశాలల ప్రిన్సిపాల్ లతో కంపోనెంట్ ల వారిగా మంజూరైన నిధులు, చేసిన వివిధ అభివృద్ధి పనులు, తదితర అంశాలపై కూలంకషంగా సమీక్షించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎంశ్రీ) పథకం ద్వారా ఎంపికైన పాఠశాలల్లో చదివే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాల్లో ఉండేలా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ఈ పథకానికి సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహణకు జిల్లాకు ఇప్పటివరకు కోటి 22 లక్షల 38 వేలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, సైన్సు లేబరేటరీలు, లైబ్రరీల ఏర్పాటు, ఫిజికల్ ఫిట్నెస్ను, పెంపొందించేందుకు, గ్రీన్ స్కూల్, వెజ్ కిచన్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలల్లో అమసరమైన మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో స్టడీ టూర్ కొరకు వెంటనే ప్రణాళికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో డీఈఓ జ్ఞానేశ్వర్, సెక్టోరల్ అధికారి వేణుగోపాల్, డీఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీ సరస్వతి శిశు మందిర్ లో

## వసంత పంచమి వేడుకలు



పరకాల, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియంలో సోమవారం సరస్వతి మాత పుటిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు 1990-2000 సంవత్సర విద్యార్థులు పాల్గొని పాఠశాలకు వాటర్ ఫ్రీజ్ ను బహుకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రబందకారిణి అధ్యక్షులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, సమితి అధ్యక్షులు డాక్టర్ నాగబండి విద్యాసాగర్ , జిల్లా కార్యదర్శి పూజారి రాజయ్య, పాఠశాల కార్యదర్శి చందుపట్ల సుదర్శన్ రెడ్డి, సభ్యులు కాచం గురుప్రసాద్ లు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది చిన్నారులు అక్షరాభ్యాసం చేశారు.

# డీట్ వెబ్సైట్ ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ఈ వెబ్సైట్ లో ఉద్యోగాలకు సంబంధించిన వివరాలు

### అర్హతను బట్టి కంపేనీలు ఉద్యోగం కల్పిస్తారు

### విద్యార్థుల కు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశం

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి3 మేజర్ న్యూస్(సూర్య): జిల్లాలోని నిరుద్యోగులు, ప్రస్తుతం చదువుతున్న ఐటీఐ,పాలిటెక్నిక్,డిగ్రీ, ప్రొఫెషనల్ విద్యార్థులకు డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) వెబ్సైట్ లో నమోదు చేసుకునేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన డిట్ పై జిల్లా స్థాయి కమిటీ సమన్వయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) వెబ్సైట్లో ప్రస్తుతం చదువుతున్న ఐటీఐ పాలిటెక్నిక్,డిగ్రీ విద్యార్థులకు కావలసిన ఇంటర్న్షిప్,డిగ్రీ పూర్తయిన విద్యార్థులకు కావలసిన అప్రెంటిషిప్ ల సమాచారంతో పాటు యువతకు ప్రైవేటు రంగంలో నిరంతర ఉద్యోగ కల్పనకు తోడ్పడుతుందని అన్నారు.నిరుద్యోగులకు, కంపెనీలకు మధ్య వారధిలా ఉండేలా డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) వెబ్సైట్ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. కంపెనీల్లోని ఉద్యోగ అవకాశాలు, అప్రెంటీస్షిప్, ఇంటర్న్షిప్ల వివరాలు దీనిలో అందుబాటులో ఉంటాయని, మనుఫ్యాక్చరింగ్ ,ఐటి, ఫార్మా,అగ్రికల్చర్, మొదలగు రంగాలకు సంబంధించిన ప్రైవేట్ సంస్థల యజమానులు (ఉద్యోగదారులు)నమోదు చేసుకుని నిరుద్యోగులు డిగ్రీ చివరి ఏడాది చదువుతున్న వారు ఈ పోర్టల్లో పేర్లు నమోదు చేసుకుంటే, కంపెనీలే నేరుగా ఎంపిక చేస్తాయని,ఇందులో నమోదైన అభ్యర్థులకు కంపెనీలు తమ అవసరాలకు తగ్గట్టుగా ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని అన్నారు. అభ్యర్థులకు కంపెనీలే నేరుగా మెసెజ్లు, ఈ- మెయిల్స్ పంపడంతో కాల్ చేసి పిలుస్తాయి.

ఇందులో తమ ప్రమేయం ఏమీ ఉండదని కంపెనీలే డైరెక్టా అభ్యర్థులతో మాట్లాడతాయని కలెక్టర్ తెలిపారు.ఈ డిట్ సెబ్సైట్ ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని నమోదు చేసుకుని నైపుణ్యత ఆధారంగా ఉద్యోగ సమాచారాన్ని పొందేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి,జిల్లా పరిశ్రమల అధికారి సాల్మాన్ రాజు,డిఆర్డిఓ కౌసల్యాదేవి,జిల్లా ఉపాధి కల్పనాధికారి మల్లయ్య, జిల్లా యువజన క్రీడల అధికారి సత్యవాణి, యంగ్ వన్ ఇండియా ప్రతినిధి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం సహాయక సంఘాలలో ఎదగాలి

### శాయంపేటకు చెందిన దాసరి కల్పనను ఆదర్శంగా తీసుకోవాలి

### హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య




హన్మకొండ ప్రతినిధి ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల న్యూ ఢిల్లీ లో నిర్వహించిన జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలకు దాసరి కల్పన, స్వయం సహాయక సంఘ సభ్యురాలికి ఆహ్వానం లభించింది. దాసరి కల్పన స్వయం శాఖ సంఘంలో చేరి అంచలంచలుగా ఎదిగి ఎస్ హెచ్ జి, గ్రామ సంఘం, బ్యాంకు లింకేజీ ద్వారా అనేక జీవనోపాదులను సృష్టించుకుని, ప్రస్తుతం నాన్ ఓవెన్ బాగ్స్ తయారీ యూనిట్ని 20 లక్షల రూపాయలతో శాయంపేటలో ఏర్పాటు చేసుకొని ప్రస్తుతం ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగడం జరిగింది. తను ఈరోజు నెలకు 10 లక్షల టర్నోవర్ కలిగి సంవత్సరానికి కోటి 20 లక్షల టర్నోవర్ తో విజయవంతంగా తన యూనిట్ ని నిర్వహించుచున్నది. తనతో పాటు 8 మంది పేద మహిళలకు ఉపాధి అవకాశం కల్పిస్తోంది. ఈ రకంగా స్వయం సహాయక సంఘం నుండి గొప్పగా ఎదిగినటువంటి మహిళలను గుర్తించి ఎస్ఈఆర్పీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో 26-01-25న నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం లభించింది.తెలంగాణ రాష్ట్రం నుంచి 12 మంది లక్పతి ధీదీ లు పాల్గొనగా అందులో కేంద్ర మంత్రివర్యులతో ముఖాముఖిలో పాల్గొనేందుకు దాసరి కల్పన మాత్రమే ఎంపిక కావడం జరిగింది. అరుదైన అవకాశం లభించింది. తను నిర్భయంగా జాతీయ భాషలో తన సక్సెస్ స్టోరీ నీ కేంద్ర మంత్రివర్యులు ముఖాముఖిలో చర్చించడం జరిగింది. సాధారణ పేద మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా ఇట్టి ఘనత సాధించిన దాసరి కల్పన ని సొమవారం కలెక్టర్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ఎం శ్రీను, అడిషనల్ డి ఆర్ డి ఓ సుధీర్, డిపిఎంలు, ఏపీఎం లు పాల్గొనడం జరిగింది.

## వాడబలిజ సేవాసంఘం తెల్లం వెంకట్రావు తో క్యాలెండరు ఆవిష్కరణ




వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 3 సూర్య మేజర్ న్యూస్ : వాడబలిజ సేవాసంఘం క్యాలెండరు ఆవిష్కరణ భద్రాచలం లో ఎం యల్ ఏ క్యాలెండరు ఆవిష్కరణ. రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా తెల్లం వెంకట్రావు చేతులమిదిగా ఆవిష్కరణ చేయడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ వాడబలిజ కులం ఎంతో ఆర్ధికంగా వెనకబడి ఉన్నది మాకు కులానికి వచ్చే సదుపాయలు గౌర్నమెంట్ నుండి అందడం లేదు అని తెలియ జేయడం జరిగింది అదేవిధంగా కొన్ని రాష్టాల వారికీ కులం సర్టిఫికెట్ ఇవ్వడం లేదు అన్నారు యం యల్ ఏ తెల్లం వెంకట్రావు స్పందించి మీకు వచ్చే సదుపాలయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ యొక్క సమస్య ను పరిష్కరించే విదంగా చూస్తాను అని అన్నారు.. అదేవిదంగా వాజీడు మండల నూతన ఎన్నికైన కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లె డేనర్జనావు. వాడబలిజ సేవాసంఘం కోశాధికారి పానేం సురేష్.సన్మానం చేశారు ఈ కార్యక్రమం లో గగ్గూరి రమణయ్య. తోట మల్లిఖార్జునరావు. గార ఆనంద్ గగ్గూరి రమేష్ తోట ప్రశాంత్ బొల్లె ఆదినారాయణ అల్లి నరేష్ కొప్పుల నరసింహారావు ఎర్రవుల ప్రేమ్ గార సాంబాశివరావు గౌరారపు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన తనిఖీలు



నెక్కొండ ఫిబ్రవరి 3 : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆదేశాల మేరకు నెక్కొండ మండలంలో రెండో రోజు సోమవారం ప్రభుత్వ గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ గిరిజన విద్యాలయాలలో అధికారుల బృందం తనిఖీలు కొనసాగించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ నెక్కొండ మండలంలోని బాలికల గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయం ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సంగతి తెలిసిందే. కలెక్టర్ త నిఖీల నేపథ్యంలో పలు లోపాలు వెల్లడి కావడంతో లోతైన విచారణకు ఆదేశించారు. ఈ మేరకు మండల ప్రత్యేక అధికారి డిఇఓ కార్యాలయ సూపరింటెండెంట్ ,సెక్టోరియల్ అధికారులు తహసిల్దార్ ఎంపీడీవో ఎంఈఓ లతో కూడిన బృందం కేజీబీవీ, తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించింది. విద్యార్థులకు అందిస్తున్న భోజనము, ఇతర రికార్డులను పరిశీలించారు. నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించనున్నట్లు తహసిల్దార్ రాజకుమార్ తెలిపారు.



# తెలంగాణ రాష్ట్రంపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వం



శాయంపేట, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రం పై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, తెలంగాణ ప్రజలు బిజెపిని ఇక ఎప్పటికీ క్షమించరని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండిపట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు జరిగిన తీవ్ర అన్యాయానికి నిరసనగా సోమవారం శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన,ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిరసన,ధర్నాలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. దేశ సమగ్రాభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకే ఈ బడ్జెట్ కేటయించినట్టు ఉందని విమర్శించారు. దేశ బడ్జెట్ బీహార్ ఎన్నికల కోసమే అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి కొరకు పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తెలంగాణ



నుండి 8 మంది బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉండి కూడా, తెలంగాణకు పెద్ద గాడిద గుడ్డు తీసుకొచ్చారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తెలంగాణకు నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ బోర్డ్ అడ్వైజర్ కమిటీ మెంబర్ బాసని చంద్రప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్, మాజీ చైర్మన్ పోలెపల్లి శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి చల్ల చక్రపాణి, నాయకులు దుబాసి కృష్ణమూర్తి, బాసని మార్కండేయ, చిందం రవి, మారేపల్లి కట్టయ్య, రాజేందర్, బాసని లక్ష్మీనారాయణ, శాంత, రాజు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నాటు సారా స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు



**వెంకటాపురం మండల ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు**

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 3 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం పరిధిలో బెస్తగూడెం గ్రామంలో కార్డాన్ అండ్ సెర్చ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు.కార్యక్రమంల లో భాగంగా బెస్తగూడెం గ్రామం దగ్గర అడవులలో నాటు సారా తయారు చేస్తున్న స్థావరాలపై దాడులు నిర్వహించారు. 2.000 లీటర్ల నాటు సారా ఊట ధ్వసం చేశారు. నాటు సారా తయారు చేసే సామాగ్రిని స్వాధీనం చేసుకు న్నారు. బెస్తగూడెం గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడమైనది.నాటు సారా తయారు చేయడం నేరమని, ఎవరైనా ఉల్లం ఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటు సారా కాస్తున్న ట్లు ఎవరు గమనించినా వెంటనే తమకు సమాచారం అందించాలని పిలు పునిచ్చారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.ఎస్సై కొప్పుల తిరుపతిరావు మాట్లాడుతూ గ్రామాల్లో అనుమానిత అపరిచిత ఎవరైనా వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం అందివ్వాలని వారికి తెలియజేశారు అలాగే ఎవరు కూడా మావోయిస్టు కార్యక్రమాలకు సహకరించవద్దని ఈ సందర్భంగా గ్రామస్తుల



కు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు

# క్రీడలు దోహదపడతాయి

### భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

### జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన క్రీడలు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్: పోలీసు ఉద్యోగం శారీరక శ్రమతో పాటు మానసిక ఒత్తిడితో కూడుకుందని దానిని అధిగమించేందుకు క్రీడలు దోహదం చేస్తాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ పేర్కొన్నారు.అనునిత్యం పోలీసు విధులలో నిరంతరం పనిలో నిమగ్నమైన జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలు నిర్వహించడం తో పాటు, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లాలోని వివిధ శాఖలకు, యువతకు క్రికెట్ పోటీలను ఎస్పి కిరణ్ ఖరే, జిల్లా అటవీ శాఖ అధికారి,నవీన్ రెడ్డి ,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి లు పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ మైదానంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ రత్నం ఆధ్వర్యంలో 4 బృందాలు పరేడ్ ను నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనాన్ని అందజేశారు. స్పోర్ట్స్ ప్రారంభమైనట్లు తెలియజేస్తున్న శాంతి కపోతాలను, బెలూన్లను గాలిలోకి వదిలి, జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు, పోలీసు క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ క్రీడల ద్వారా ఐకమత్యం, టీమ్స్ స్పిరిట్, క్రమశిక్షణ అలవడుతాయని, ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వివిధ శాఖలు, ఉద్యోగుల మధ్య సఖ్యత పెరిగి, విధులలో కలిసిమెలిసి పనిచేస్తూ ఉండడం జరుగుతుందని తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీలలో ఆడాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా క్రీడల నిర్వహణ జరుగుతుందని ఎస్పి తెలిపారు. మరో మూడు రోజులు ఈ క్రీడలు కొనసాగుతాయని అన్నారు. అనంతరం నవీన్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు శాఖ క్రీడలు నిర్వహించడం సంతోషమని, ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇలాంటి క్రీడా పోటీల లోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలియజేశారు. అనంతరం వాలీబాల్, క్రికెట్, క్రీడలను ఎస్పి, డిఎఫ్ఓ, సబ్ కలెక్టర్, సింగరేణి జియం అదనపు ఎస్పీ లు అడి క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్ ఏఆర్ ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ భూపాలపల్లి, చిట్యాల, మాహదేవ్ పూర్, సిఐలు నరేష్ కుమార్, మల్లేష్ రామచంద్రరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్ జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్లు ఎస్సైలు, వివిధ శాఖల క్రీడాకారులు పాల్గొన్నారు.








### బిజెపి జిల్లా అధ్యక్షుడికి

## గజ మాలతో సత్కారం

నర్సంపేట, ఫిబ్రవరి 3,మేజర్ న్యూస్ (సూర్య):వరంగల్ జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన గంట రవికుమార్ ను గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .భారతీయ జనతా పార్టీ తెలంగాణ సంఘటనా పర్వ్ 2024 ఎన్నికల నియామావళి ఆధారంగా రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ సోమవారం రోజున వరంగల్ జిల్లా అధ్యక్షునిగా గంట రవికుమార్ ని నియమించారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో బిజెపి పార్టీ శ్రేణులు డా. గోగులు రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఘంటా రవికుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం మండలాల అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, యువమోర్చా నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బిజెపి వరంగల్ జిల్లా

## అధ్యక్షుడిగా గంట రవికుమార్




వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి3 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా గంట రవికుమార్ కు రెండోసారి జిల్లా అధ్యక్షుడు భాద్యతలు అప్పచెప్పిన బీజేపీ అదిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చినట్టుగా నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలో బీజేపీ బూత్ స్థాయిలోనూ, పార్టీ బలోపేతం అయ్యేలా శ్రమిస్తాను అని అన్నారు.పార్టీ సీనియర్ నేతల మార్గదర్శకత్వంలో రాష్ట్ర జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా జిల్లా స్థాయిలో కార్యక్రమాలను అమలు చేస్తూ నిరంతరం పార్టీ కోసం కృషి చేయడమే నా మొదటి ప్రాధాన్యత అని తెలిపారు.

# సమయపాలన పాటించని మండల పరిషత్ సిబ్బంది



నడికూడ ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్: నూతన నడి కూడ మండలం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అందరూ నిర్లక్ష్యం వీడడం లేదు. ఏనాడు మండల పరిషత్ కార్యాలయానికి సమయపాలన పాటించి హాజరైన దాఖలాలు లేవు. మండల పరిషత్ లో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించకుండా సోమవారం 11 దాటిన కార్యాలయానికి హాజరైన దాఖలాలు లేవు. ప్రతిరోజు ఇదే తథంగం. ప్రతిరోజు మధ్యాహ్నం ఏదో సమయానికి కార్యాలయానికి వచ్చి ఏదో అవసరం నిమిత్తం హాజరు పట్టికలో హాజరు వేసుకొని మళ్లీ గంట సేపు లోపే జిల్లా కేంద్రంలో పని ఉంది అని కుంటి సాకులు చెబుతూ బయటపడే అధికారులు చాలామంది నడికుడ మండల పరిషత్ లో పనిచేసే సిబ్బంది ఉన్నారు. గై హాజరైన సిబ్బంది వచ్చిన నాడు పూర్తిస్థాయిలో రిజిస్టర్ లో సంతకాలు చేసి కార్యాలయాన్ని తప్పుదోవ పట్టిస్తున్న దాఖలాలు ఉన్నాయి. ఎవరైనా గ్రామాల ప్రజలు అవసర నిమిత్తం కార్యాలయానికి వస్తే గ్రామాల పర్యటనకు వెళ్లడం జరిగింది. లేక జిల్లా కేంద్రంలో పని ఉంది అని అధికారులు అందుబాటులో లేరు అని కిందిస్థాయి సిబ్బంది దాటి వేసే ధోరణి చెప్పడం జరుగుచున్నది. వారికి కార్యాలయ అధికారుల అండదండలతో మాత్రం పూర్తిస్థాయిలో హాజరు పట్టికలో హాజరు పడడం జరుగుచున్నవి. అసలు మండల పరిషత్ లో ఎంతమంది ఉద్యోగులు ఉన్నారు. పనిచేసేవారు ఎంతమంది అని జిల్లా అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్లు పరిశీలించిన దాఖలాలు నాటి నుండి నేటి వరకు లేవు.



జిల్లా అధికారులు మండల పర్యటనకు వస్తున్నారంటే పూర్తిస్థాయిలో అధికారులు సిబ్బంది అప్రమత్తమై కార్యాలయంలో వేచి చూస్తారు. తదుపరి రోజు నుండి కార్యాలయం ఖాళీ కుర్చీలకే పరిమితమవుతుంది. నూతన మండల కేంద్రంలో తూ తూ మంత్రంగా మండల పరిషత్ కార్యాలయం నడుస్తున్నట్లు కనబడుచున్నది. . మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్ ను వివరణ కోరగా నడి కూడ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధికారులు మరియు సిబ్బంది సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తే వారికి మెమోలు జారీ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవర్ని ఉపేక్షించేది లేదు అని జిల్లా అధికారుల దృష్టి కి కూడా తీసుకెళ్తామని తెలిపారు.

## ప్రజావాణి వినతులు

# త్వరితగతిన పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి లో స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి లతో కలసి వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 103 రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అందులో భూ సంబంధిత సమస్యల పై 34, కలెక్టరేట్ 16,డిఆర్డిఓ 4, జిడబ్ల్యూఎంసి -7, పోలీసు శాఖ-7ధరఖాస్తులు, వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పైన దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరకాస్తుదారునికి స్పష్టంగా తెలియపరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



దరఖాస్తులు పెండింగ్లో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. సీఎం ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలి

### ప్రజావాణికి 71 దరఖాస్తులు: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణిలో ప్రజలు అందజేసిన ఆర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి ఆర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం 71 దరఖాస్తులు అందజేశారని తెలిపారు.అట్టి ఆర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 71 దరఖాస్తులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ గణేష్, ఆర్డీవో నారాయణ, , డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈఓ విద్యాలత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ సూర్య: జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 10న మొదటి దశ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమ నిర్వహణపై జిల్లాస్థాయి అధికారులతో టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సంవత్సరంలో ఆరు నెలలకోసారి రెండు సార్లు నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 10న చేపట్టే ఈ కార్యక్రమంలో అల్బెండ జోల్ మాత్రను అందిస్తామని, ఈ మాత్ర నులి పురుగుల సంక్రమణను నియంత్రించుటలో సహాయపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని కళాశా లలు, పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాల్లో 1-19 ఏళ్ల వయసు గల పిల్లలందరికీ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ప్రతి విద్యాసంస్థల్లో అత్యవసర ప్రతిస్పందన బృందం కింద ఏఎన్ఎంలు, ఆశాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నులి పురుగుల సంక్రమణ, నిర్మూలన పట్ల విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ప్రజలకు విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించాలన్నారు. అలాగే సరిపడా ఔషధ గుళికలు అందుబాటులో ఉండేలా సరిచూసు కోవాలన్నారు. మండలాల స్థాయిలో ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, సీడీపీఓలు, పంచాయతీ కార్యదర్శులచే సమన్వయ సమావేశాలను ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలో సూపర్వైజర్ లు, మెప్మా ఆర్పీలతో సంయుక్తంగా సమావేశాలను నిర్వహించి ఈ కార్యక్రమంపై తెలియజేయాలని వివరించారు. ఫిబ్రవరి 10న అన్ని మండలాల్లోని పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారిని, మున్సిపాలిటీ పరిధిలో వార్డు అధికారులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి, ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని తెలిపారు.ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పీహెచ్సీ డాక్టర్, ఐసీడీఎస్ సూపర్వైజర్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఈ కార్యక్రమం కోసం నోడల్ ఉపాధ్యాయులను గుర్తించాలని, పరిశుభ్రమైన తాగునీరు, గ్లాసులు, తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. చేతుల పరిశుభ్రతపై విద్యార్థులు, చిన్నారులకు పోస్టర్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, దీనిపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని, అందుకు తగిన కార్యాచరణను రూపొందించాలని సూచించారు. ఈ నెల 10న చేపట్టే కార్యక్రమంలో ఎవరైనా ఈ మాత్రలు వేసుకోని వారు ఉంటే 17వ తేదిన మాప్ అప్ రోజుగా నిర్వహించి, ఈ నులి పురుగుల నిర్మూలన మాత్రలను అందజేస్తామని తెలిపారు.అనంతరం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన పోస్టర్లను అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈఓ రమేష్, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీపీఓ స్వరూప, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీదేవి, పీఓ సీహెచ్ఐ స్వర్ణకుమారి, పీఓ ఎన్టీఈపీ భాస్కర్, డా. శ్యాం కుమార్, ఆర్బీఎస్కే నోడల్ అధికారి శ్రీవాణి, సీహెచ్ఓ జైపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# నెక్కొండలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



నెక్కొండ ఫిబ్రవరి 3: నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్యామల నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజైన పంచమి పర్వదినాన సరస్వతీ అమ్మవారి జన్మదినం కావడంతో శ్రీ సూక్త విధానంలో అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి విశేష పూజలు జరిపారు. ముఖ్యంగా పలువురు పిల్లాపాపలతో తరలివచ్చి తమ చిన్నారులకు పవిత్ర వసంత పంచమి పర్వదినవేళ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఆలయ అర్చకులు బివియన్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి ప్రసాదం ఆశీస్సులు అందించి పిల్లలతో ఓనమాలు దిద్దించారు. అలాగే సోమవారం కావడంతో ఆలయంలో కొలువుదీరిన రామలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకం చేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కుడికాల సుధాకర్ బొల్లం పూర్ణ చందర్ ,గుండెబోయిన రాములు , హరీష్ ప్రవీణ్ , రాధిక, రుక్మిణి, విశాలాక్షి , స్వర్ణలత నిర్మల తదితరులు పాల్గొన్నారు







## మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన గొడిశాల రవీందర్



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి3, మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ కమిషనర్ గా గొడిశాల రవీందర్ సోమవారం పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కమిషనర్ గా అదనపు బాధ్యతలు చేపట్టిన నిమ్మ కృష్ణారెడ్డి కొంపెల్లికి బదిలీపై వెళ్లగా కాజీపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న తాను బదిలీపై ఇక్కడకు రావడం జరిగిందన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాని గ్రామ పంచాయతీకి మున్సిపాలిటీకి చాలా తేడా ఉంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ ను ఏ లక్ష్యంతో మున్సిపాలిటీ చేసిందో ఆ లక్ష్యం నెరవేరుస్తానని తెలిపారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, నీరు, వీధి దీపాల సౌకర్యాలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు.ప్రజల ఆకాంక్ష మేరకు వారి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి తన సాయశక్తుల కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీ ఏర్పాటుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్ తో దుక్కిటేద్దు మృతి



గణపురం రూరల్, ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన ఇనుగాలా రవికి చెందిన దుక్కి టెద్దు సోమవారం విద్యుత్ షాక్ తో మృతి చెందింది. సుమారు 60 వేల విలువచేసే ఎద్దు మృతి చెందడంతో బాధిత రైతు కన్నీరు మున్నీరుగా విలపించాడు. తన ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

# బడ్జెట్ లో తెలంగాణ పట్ల వివక్ష చూపిన బీజేపీ ప్రభుత్వం



### 8 మంది ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణకు బడ్జెట్ లో సున్నా

### బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు తీవ్ర అన్యాయం

### వర్ధన్నపేటలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన

వర్ధన్నపేట,03ఫిబ్రవరి(మేజర్ న్యూస్ సూర్య); కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రం పట్ల తీవ్ర వివక్ష చూపిందని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ పట్ల వివక్షకు నిరసనగా కార్యక్రమాలు చేపట్టాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ పిలుపు మేరకు,శాసన సభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు సోమవారం వర్ధన్నపే ట మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ లో మండల కాంగ్రెస్,టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యలో భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,వర్ధన్నపేట టౌన్ ప్రసిడెంట్ మైస సురేష్ కుమార్ లు మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాధనలలో కేంద్ర బడ్జెట్ నిధులు దక్కలేదని,పలు ప్రాజెక్టులు,పథకాలకు, నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీకి వినతి పత్రం ఇచ్చినప్పటికీ బడ్జెట్ లో కేంద్రం తెలంగాణకు మొండి చెయ్యి చూపిందని మండిపడ్డారు. కేటాయింపులపై రాష్ట్ర ఆర్థిక శాఖ కేంద్రానికి విడిగా వివరాలను పంపిందని అయినా ప్రధాన ప్రాజెక్టు లకు నిదులేవి పెద్దగా రాలేదని,గత మూడేళ్లుగా కేంద్రం నుంచి గ్రాంట్ల పద్దు కింద పూర్తి స్థాయిలో నిధులు దక్కలేదని ఆరోపించారు.దాదాపు పదేళ్లుగా విభజన హామీల అమలు



కోసం ఎదురు చూస్తున్న తెలంగాణకు ఈ సారి కూడా కేంద్ర బడ్జెట్ లో నిరాశే మిగిలిందన్నారు.బయ్యారం స్టీల్ ప్లాంట్ ఊసే లేదు,అదిలాబాద్ సిమెంట్ ప్లాంటు పునరుద్ధరణ లేదు,నిజామాబాద్ పసుపు బోర్డుకు నిధులు ఇవ్వలేదని వాపోయారు.ఆహార భద్రత చట్టానికి గతంలో 2.70 లక్షల కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత్వం 2.04 కోట్లకు కుదించడం దుర్మార్గమని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్,తుమ్మల రవీందర్,మంచాల రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రతి బానుప్రసాద్,మార్కెట్ డైరెక్టర్లు ఎద్దు శ్రీనివాస్, మల్యాల దేవేందర్,టెంపుల్ డైరెక్టర్ బండి సరిత, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిదుముల్ల భాస్కర్,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా నాయకులు తూల్ల రవి,టౌన్ కాంగ్రెస్ నాయకులు సిలివేరు శ్రీధర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య,మాజీ డైరెక్టర్ మాదవి,తాటికాయల దిలీప్,బిర్రు రాజు,పోసాని దేవేందర్ రావు,మరుపట్ల ప్రశాంత్,ఎండీ సోహెల్,జన్ను బిక్షపతి,అనిమిరెడ్డి రామచంద్రారెడ్డి,దుప్పెల్లి రమేష్,దుబ్బ యాకయ్య, తదితరులు పాల్గొన్నారు

# లక్షల డప్పులు.. వేలాది గొంతులు కరపత్రం ఆవిష్కరణ

### దండోరా ఉద్యమానికి తుడుం దెబ్బ మద్దతు

### పస్రాలో డోలీలతో ఆదివాసీల ప్రదర్శన

గోవిందరావుపేట, ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్ సూర్య): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం పసరలో లక్ష డబ్బులు వేలాది గొంతులు కరపత్రాన్ని ఆవిష్కరించారు. సోమవారం పస్రాలోని కొమరం భీం విగ్రహం వద్ద తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత కృష్ణ సభాధ్యక్షతలో వట్టొా ఉపేందర్ మాట్లాడుతూ ఈనెల 7న రాష్ట్ర రాజధాని హైదరబాద్ లో జరగబోవు లక్షల డప్పులు వేలాది గొంతులు సాంస్కృతిక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసి, ఆదివాసి ఉప తెగలు, తుడుందెబ్బ నేతృత్వంలో ప్రత్యక్షంగా పాల్గొంటామని వట్టం ఉపేందర్ తెలిపారు. దేశంలో అత్యంత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ వర్గీకరించండి ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ల పేర్ల కాలయాపన చేస్తుందని, కాలయాపనతో జాప్యం చేయాలని చూస్తుందని జాప్యం పై షెడ్యూలు కులాలలోని షెడ్యూలు తెగలలోని అణగారిన బిడ్డలకు అన్యాయం జరుగుతుందని, ఈ విషయాన్ని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పోరాటాలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వాలు కమిషన్ల ప్రకారంగా వర్గీకరణ న్యాయ సమ్మతం తేల్చి చెప్పినప్పటికీ కాలయాపనతో కల్లి బొల్లి మాటలతో కాలం వెళ్లదియాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని ఇట్లాంటి చౌక బారు వేషాలు మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్,



తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రామణాల లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ ఆదివాసి సంఘాల రాష్ట్ర సమన్వయ కర్త పుట్ట రవిమాదిగ, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బక శ్రావణ్ కుమార్, నాయక పోడ్ దెబ్బ ములుగు నియోజక వర్గ అధ్యక్షులు ఎర్నే ధనుంజయ్, నాయక పోడ్ తుడుం దెబ్బ అనుబంధ సంఘం ఆదివాసీ మహిళ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమురం లక్ష్మి కాంత, ఇరుగు పైడి మాదిగ ఎంఎస్పి జాతీయ నాయకులు చత్తీస్గడ్ రాష్ట్ర ఇంచార్జ్, ములుగు జిల్లా ఎమ్మెస్పి పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ, మాదిగ ఉద్యోగుల జిల్లా కోఆర్డినేటర్ నెమలి నరసయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు పుల్లూరు కరుణాకర్ మాదిగ,ప్రజా సంఘాల జెఎసి అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, ఆదివాసీ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ముర్రం ఈశ్వరమ్మ, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పూనెమ్ బాలకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దుగ్గరపు వీరభద్రమ్, మాహుబాద్ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం, తుడుందెబ్బ ములుగు జిల్లా ముఖ్య నాయకులు ఈక జగ్గారావు, పెండగట్ల బాలరాజు, వట్టొా సురేష్ ఆదివాసి తదితరులు వందలాది ఆదివాసీలు పాల్గొన్నారు.




## సౌర శక్తితో రైతులకు ఆదాయం

### ములుగు డిఈ నాగేశ్వరరావు



ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలోని రైతులు వారికి సంబంధించిన బంజరు భూములు , వ్యవసాయానికి అనుగుణంగా లేని భూముల్లో సౌర శక్తిని ఉత్పత్తి చేసి ఆదాయాన్ని పొందవచ్చు అని టిజిఎన్పిడిసిఎల్ ములుగు డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హత గల లబ్ధిదారుల నుండి సోలార్ ప్లాంట్లు పెట్టుకోవడానికి వాళ్ల పేర్లు పొందుపరచడానికి అవకాశం ఉందన్నారు. 4000 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు, 500 కిలోవాట్ల నుండి 2 మెగావట్ల వరకు ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చని, ఒక మెగావాట్ పవర్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు 3.5 నుండి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుందని తెలిపారు. వివరాలు దరఖాస్తు నమోదు చేసుకోవడానికి రీరీర్ట.ఙ్చుచీభొ్ట్చజ్ఞ్చుఙ్చు.జౌఠి.జీ వెబ్సైట్లో లాగిన్ కావాలని కోరారు. ఆసక్తిగల రైతులు ఈనెల 22 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. టీజీ రెడ్కొ డిజియం 6304903933, జిఎం 9000550974 నెంబర్లను సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని డిఈ కోరారు.

## సోషల్ మీడియాలో

## రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టొద్దు

### గీసుగొండ సీఐ - ఏ.మహేందర్

గీసుగొండ ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ (సూర్య) సోషల్మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే చట్టరీత్యా చర్యలు తప్పవని గీసుగొండ సీఐ ఏ.మహేందర్ హెచ్చరించారు.గీసుగొండ మండలంలో ఏర్పాటు చేసిన వాట్స్ అప్ గ్రూప్ లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొద్ది రోజులుగా ఒకరి పై ఒకరు పోస్ట్ లు పెడుతున్నరు.ఈ విషయం సీఐ దృష్టికి చేరడంతో సదరు వ్యక్తులను తహసిల్దార్ ముందు బైండోవర్ చేశారు.రెచ్చగొట్టే విధంగా ఎవరు పోస్ట్ చేసిన సదరు వ్యక్తులతో పాటు అడ్మిన్ పై చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

# నాటుసారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్, పోలీసుల దాడులు

### ఏడు గ్రామాల్లో ముకుమ్మడి దాడులు

### 46 లీటర్ల నాటుసారాతో పాటు 150 కేజీల పంచదార, 4 కేజీల యేస్టు స్వాధీనం

ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 2 (మేజర్ న్యూస్ సూర్య): నాలుగు ఎక్సైజ్ టీమ్లు, సివిల్ పోలీస్లు కలిసి సంయుక్తంగా సోమవారం ములుగు, వెంకటపురం మండలాల్లోని ఏడు గ్రామాల్లో నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ములుగు మండలంలోని మల్లంపల్లి, జకారం, అబ్బాపూర్, శ్రీరాములపల్లి, వెంకటాపూర్ మండలంలోని ఇంచన్ చెరుపల్లి, మల్లయ్యపల్లి, నల్లగుంట గ్రామాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 46





లీటర్ల నాటుసారాను, 150 కేజీల పంచదారను, 4 కేజీల యేస్టు, 1300 లీటర్ల బెల్లం పానకం, మూడు మొబైయిల్ను స్వాధీనం చేసుకున్నారు. ఎనిమిది కేసులు నమోదు చేసి ఎనిమిది మందిని తహశీల్దార్ ముందు బైండోవర్ చేశారు. పట్టుకున్న సామాగ్రి విలువ 5 లక్షల మేర ఉంటుందని అంచనా వేశారు. ఈ దాడుల్లో హైదరాబాద్ ఎస్టిఎఫ్ బి టీమ్ లీడర్ ప్రదీప్రావు, ఎస్సై బాలరాజు, ములుగు ఎక్సైజ్ స్టేషన్ ఎస్హెచ్ఓ సుధీర్ బృందం, డిటిఎఫ్ భూపాల్పల్లి రాజసమ్మయ్య, లింగయ్య బృందం, ఎసీ ఎన్ ఫోర్స్మెంట్ సీఐ రజిత బృందం, వెంకటపురం పోలీస్ స్టేషన్ ఎస్సై బృందం నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించారు. నాటు సారా బట్టిలపై దాడులు నిర్వహించడం పట్ల ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి సిబ్బందిని అభినందించారు.





## ఘనంగా వసంత పంచమి

# అక్షరాభ్యాసోత్సవాలు



కాళేశ్వరం ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్ సూర్య): సరస్వతి దేవికి ప్రీతి పాత్రమైన వసంత పంచమి సందర్భంగా కాళేశ్వరం లో శ్రీ మహా సరస్వతి దేవి అమ్మవారి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసోత్స వాలు ఘనంగా నిర్వహించి చిన్నారులకు పలక, బలపములు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి ఎస్ మహేష్ , మాజీ ధర్మకర్తలు మెంగాని అశోక్, శ్యాంసుందర్ ,గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## పేద అబ్బాయి దశదిన కర్మ కోసం ఆర్థిక సహాయం





ఏటూరునాగారం. ఫిబ్రవరి 3.మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా, ఏటూరునాగారంకు చెందిన గంజి రంజిత్ ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది. అతడికి ఇల్లు లేదు. చిన్న పూరి గుడిసెలో ఉంటున్నాడు. పైగా వికలాంగుడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అమ్మాయి ఏడో తరగతి, అబ్బాయి మూడవ తరగతి చదువుతున్నారు. అతడి దశదినకర్మ మరియు ఇతర కార్యక్రమాల కోసం డబ్బులు లేక వారి కుటుంబ సభ్యులు దాతల సహాయం కోరగా యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఏటూరునాగారంకు చెందిన గజ్జెల సుమన్ తెలంగాణ పద్మశాలి ఉపాధ్యాయ పరపతి సంఘం, పద్మశాలి సంఘం(ములుగు), సేవ్ ద లైఫ్ ఫౌండేషన్ సభ్యులు, గొట్టిముక్కుల (వంగరి) చరిత సాగర్- విశ్వతేజ దంపతులు మరియు దాతల సహాయంతో వాట్సాప్ ద్వారా సేకరించిన అమౌంట్ మొత్తము 12000 రూపాయల ఆర్థిక సహాయం మహ్మద్ సులేమాన్, సామాల శివల ద్వారా వారికి అందజేయడం జరిగిందిఅని సుమన్ అన్నారు . ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో చామర్తి కిషోర్, కోరం రవి, బత్తుల దేవేందర్, రవి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , ఊరటి రవికుమార్, వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట నాయకులు



వర్ధన్నపేట.ఫిబ్రవరి03(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండంల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమించబడ్డ గంట రవికుమార్ ని వర్ధన్నపేట నియోజకవర్గం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ కన్వీనర్ శ్రీరామ్ భూపాల్ వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్. జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి. రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు పంజా వెంకటేశ్వర్లు. హనుమకొండ జిల్లా దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బర్ల నవీన్. హసన్ పర్తి మాజీ మండల అధ్యక్షులు చంద్రమౌళి ఉన్నారు. రెండోసారి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన గంట రవికుమార్ భారతీయ జనతా పార్టీని జిల్లాలో ఎదురులేని శక్తిగా తీర్చిదిద్దే విధంగా పనిచేసే కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి కార్యకర్తల సాధక బాధకాల ను కూడా తీర్చడంలో ముందు ఉంటానని కార్యకర్తలకు మనోధైర్యం కల్పించారు.



# జిల్లా అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేతలు

### హనుమకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులుగా కోలను సంతోష్ రెడ్డి, గంటా రవి కుమార్, ఘనంగా సన్మానించిన పరకాల బిజెపి నేతలు



పరకాల ,ఫిబ్రవరి 0 3, మేజర్ న్యూస్ సూర్య: భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా నూతనంగా నియమితులైన అధ్యక్షు లు కొలను సంతోష్ రెడ్డి , వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి లను సోమవారం బిజెపి పరకాల నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగ డాల కాళీ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, పరకాల మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్స్ ఆర్పీ జయంతి లాల్, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, బిజెపి నాయకులు మార్త బిక్షపతి, మార్త రాజభద్రయ్య, కుక్కల విజయ్ కుమార్, సంఘు పురుషోత్తం బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్, ఆర్ పి సంగీత తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

### సామాన్యులకు అందని ద్రాక్షగా కేంద్ర బడ్జెట్
### అంకెల గారడీ తో మాయ చేసి చూపించారు
### నిర్మల సీతారామన్ బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేసిన వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం

వర్ధన్నపేట. ఫిబ్రవరి 03(మేజర్ న్యూస్ సూర్య); పార్లమెంట్లో నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మైనార్టీలు, దళితులు, మహిళలు, తమ భద్రతపై ఆందోళన చెందుతున్నారని, బడ్జెట్లో మహిళల భద్రత ఊసే ఎత్తలేదు అని అన్నారు. ఆంధ్ర బీహార్ కు ప్రకటించిన దాంట్లో తెలంగాణకు 25 శాతం కూడా ప్రకటించలేదని అన్నారు. వారికి ఎందుకు ఇచ్చారు అని మేము అడగటం లేదు మాకు కూడా న్యాయం చేసి సమానంగా నిధులు ప్రకటించి ఉంటే బాగుండేదని ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణను మరోసారి విస్మరించారని మండిపడ్డారు. రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం, ట్రిపుల్ ఐటీ సంస్థలను కేటాయించాలని ఎప్పటినుంచో అడుగుతున్న ఈ బడ్జెట్ లో కూడా కేటాయించలేదని అన్నారు. జిల్లాకు నవోదయ విద్యాలయం కేటాయించాలన్న మా వినతిని పెడచెవిన పెట్టారని ఆరోపించారు. ఎన్నికలుంటేనే రాష్ట్రాలను పట్టించుకుంటామన్న వైఖరి సరికాదని, మోడీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంటారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. రూపాయలు 50 లక్షల 65 వేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం వాళ్లు అధికారంలో ఉన్న కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రజలను అంకెల గారడీతో మాయ చేసి చూపించారని, ఆశల పల్లకిలో ఊరేగించి ఉసురుమనిపించారని కుల్ల యాకాంతం విమర్శించారు. పేదరికం నుండి 25 కోట్ల మందిని బయట తీసుకొస్తే ఆకలి సూచికలో ప్రపంచంలో 102 వ స్థానం నుండి 107 వ స్థానానికి ఎలా దిగజారిందో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పాలని అన్నారు. తగ్గుతున్న తలసరి ఆదాయం



దేనికి సంకేతము అర్థం చేసుకోవచ్చన్నారు. దేశంలో 30 కోట్ల మంది యువత నిరాశ నీస్పృహల్లో ఉన్నారని వారి ఉపాధి కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పలేదని, దేశవ్యాప్తంగా దారిద్ర రేఖకు దిగువనున్న కోట్లాదిమంది ప్రజలకు నేటికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. పేద ప్రజల కష్టార్జితం ద్వారా సంపాదించిన దేశ సంపదను మోడీ ప్రభుత్వం సంపన్నులకు, కార్పొరేట్లకు, 11 సంవత్సరాల పాలనలో పేదల సంక్షేమంపై విద్య వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది వేతన జీవులకు సంఘటిత అసంఘటిత కార్మిక వర్గాన్ని తీవ్ర నిరాశ మిగిలింది అన్నారు. ఈ బడ్జెట్ దేశ ప్రజలను నిరాశపరిచిందని, బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంతో పాటు దేశం దివాలా తీస్తుందని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం వ్యాఖ్యానించారు.

# బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

### కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కేంద్రం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి




పరకాల, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ సూర్య:బిజెపి యేతర రాష్ట్రాలకు బడ్జెట్లో వివక్షత చూపుతూ సమైక్య స్ఫూర్తి కి విరుద్ధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు నిధుల కేటాయింపులో మొండి చేయి, కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి బస్టాండ్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన నిరసన ర్యాలీ కార్యక్రమంలో టి పి సి సి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నల్ల బ్యాడ్జి లతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కేవలం రాజకీయాల లబ్ధితోనే రాష్ట్రాలను నిర్లక్ష్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టేలా రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని, బిజెపి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. 2028 లో డి లిమిటేషన్ జనాభా ప్రాతిపదికన చేస్తామని కేంద్రం అంటుందని,దానితో దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరగబోతుందని పేర్కొన్నారు. కెసిఆర్ రాజ్యాంగాన్ని మారుస్తానని అంటే ప్రజలు ఫాం హౌస్ కు పరిమితం చేశారని, రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న బిజెపిని ఇంటికి పంపే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వనరుల నుండి వచ్చే ఆదాయం 60 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయాలి, దానికి విరుద్ధంగా 6శాతం కూడా ఇవ్వడం లేదన్నారు. దేశాన్ని పాలించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని కుల గణనకు వ్యతిరేకం బీజేపీ అని, కులగణన చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. తెలంగాణ ప్రాంత బిజెపి మంత్రులు, ఎమ్మెల్యేలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే రాజీనామా చేసి నిరసన తెలుపాలని డిమాండ్ చేశారు.విభజన హామీల పట్ల నిర్లక్ష్యం, తెలంగాణ పట్ల అన్యాయాన్ని ప్రశ్నించాల్సిన అవసరం మనందరిపై ఉందని,ఇందిరమ్మ ఇండ్లు అని పేరు పెడితే కేంద్రం నిధులు ఇవ్వమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అంటున్నారని, ఎవరి జాగీర్ అని ప్రశ్నించారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ పాలనలో ప్రతి పౌరునికి హక్కులు కల్పించడమే కాకుండా గరీబటావో నినాదంతో పేదల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేశమని అన్నారు.ఫేక్ న్యూస్ తో తప్పుడు సమాచారాలను ప్రజలను తప్పుదారి పట్టించేలా వ్యవహరిస్తున్నారని, బి ఆర్ ఎస్ ను ప్రజలు ఇప్పటికే తరిమి కొట్టారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో డిపాజిట్లు రాకుండా చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన6 గ్యారెంటీలు,హామీలను అమలు చేస్తూ అనేక అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నామని, ఇచ్చిన మాట నిలబెట్టుకునేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, గత 10 సంవత్సరాల నుండి ప్రజలకు మొండి చేయి చూపారని అన్నారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాలలో 7 లక్షల కోట్లు అప్పుచేసి ప్రజల నెత్తిన భారం మోపిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒకసారి చూపుతోందని, బడ్జెట్లో కేటాయింపులు చేయలేదన్నారు. బిజెపి చేస్తున్న అన్యాయాన్ని ప్రజలందరిలోకి తీసుకెళ్లాలని పిలునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిజెపి మేలుతో రాష్ట్రాల పట్ల ఈ విధంగానే వివక్ష చూపిస్తే రాబోయే ఎన్నికల్లో బిజెపిని ప్రజలు ఇంటికి పంపడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం



రాయపర్తి, ఫిబ్రవరి 3(మేజర్ న్యూస్ సూర్య):కేంద్రా ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందనీ కాం౹ గెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు.బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్టం పై వివక్షతను నిరసనగా సోమవారం మండల కేంద్రంలోని వరంగల్ -ఖమ్మం జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు,ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే నిధులు కేటాయించడం బిజెపి అధికార దాహాన్ని ప్రదర్శించడమేనని,తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను ఇచ్చిన తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్ర కేటాయింపుల్లో రాష్టానికి, మొండి చేయి చూపెట్టడం, మోడీ నియంతృత్వ పాలనకు నిదర్శనం అన్నారు.రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ కి ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలను, ప్రజలు ఎవరు నమ్మే యోచనలో లేరని, కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటో హమ్యా నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ముద్రపోయిన వెంకటేశ్వర్లు, పెళ్లి మహేందర్ రెడ్డి, ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, ఎండి ఉస్మాన్, గబ్బెట బాబు, చిర్ర మల్లయ్య,ఐరెడ్డి ఎల్లారెడ్డి, మందాటి సుదర్శన్ రెడ్డి, ఎస్కే రఫీ, మల్యాల నరసింహమూర్తి, మచ్చ రమేష్, పిరని ప్రవీణ్,భూక్యా పరమేష్,గుగులోత్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు టీ జీ ఓ సంఘం స్టాండింగ్ కమిటీ సమావేశం

### -హాజరుకానున్న రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 3,మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం స్టాండింగ్ కమిటీ సమావేశం తో పాటు నూతన సంవత్సరం డైరీ ఆవిష్కరణ ఫిబ్రవరి 4వ తేదీ మంగళవారం నిర్వహిస్తున్నట్లు మహబూబా జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ,కార్యదర్శి కొప్పు ప్రసాద్ లు ఓ ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు హాజరవుతారన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని గెజిటెడ్ అధికారులు,జిల్లా ఆఫీసర్లు, మండల అధికారులు స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరై జయప్రదం చేయాలన్నారు.కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సత్యనారాయణ,సహాధ్యక్షులు,శ్యామ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్ మోహన్ రావు మరియు రాష్ట్ర నాయకులు కూడా హాజరవుతారని వారు తెలిపారు.

## అంగన్వాడి పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు



నడికుడ ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లా డి ఎం హెచ్ ఓ ఆదేశాల మేరకు పరకాల వైద్య బృందం నడి కూడ మండల కేంద్రంలోని అంగన్వాడి పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. దగ్గు విరోచనాలు జ్వరం లాంటి పరీక్షలు చేసి వాటికి తగిన మందులు అందజేయడం జరిగింది. ఏమైనా ఇబ్బందికర వ్యాధులతో ఇబ్బంది పడితే వారిని ఎంజీఎం కు తరలించడం జరుగుతుందని తెలిపారు పిల్లలు వయసుకు తగ్గట్టు బరువు ఎత్తు ఉండేలా ఆహారం అందించాలని తెలియజేశారు ప్రతి అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు సంవత్సరానికి రెండు సార్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## సదరం స్లాట్ బుక్ చేసుకోవాలి.

### -జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు

మహబూబాబాద్, ఫిబ్రవరి3,మేజర్ న్యూస్ (సూర్య ):జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ ఆదేశానుసారం జిల్లా లో దివ్యాంగులకు వైకల్య పరీక్షలను సదరం క్యాంపు ల ద్వారా నిర్వహించి అర్హత గల వారికి సదరం సర్టిఫికెట్ లను ఇచ్చుటకు గాను ఫిబ్రవరి-2025 మాసంలో జరిగే సదరం క్యాంపులను అనగా 04.2.2025 మంగళవారం నాడు మద్యాహ్నం 12:00 గంటలకు అన్ని మీ సేవ కేంద్రాల్లో స్లాట్లు ప్రారంభమవుతాయని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. సంబంధిత వారు స్లాట్ బుక్ చేసుకొని వారికి వచ్చిన తేదీన సదర%శీ% క్యాంపు జరిగే గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ లో హాజరు కావాలని తెలిపారు..

# మహబూబాబాద్ జిల్లా పోలీసులకు పతకాల పంట



### -రాష్ట్ర స్థాయి పోటీలలో విజయ దుందుభి మోగించిన జిల్లా ఖాకీ కుసుమాలు

### -సాధించిన విజయాలు పోలీస్ శాఖ కు గర్వకారణం

### -జాతీయ స్థాయిలో విజయ పరంపర కొనసాగాలి

### -విజేతలను అభినందించిన జిల్లా సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి .పిబ్రవరి 3,మేజర్ న్యూస్ (సూర్య):3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో మహబూబాబాద్ జిల్లా పోలీస్ లకు పథకాల పంట పండింది. కరీంనగర్లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో మహబూబాబాద్ జిల్లా ఖాకీ కుసుమాలు విజయదుందుభి మోగించారు. 2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన ఈ క్రీడా సమారోహం లో మహబూబాబాద్ జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు 04-స్వర్ణం, 04-రజత మరియు 04-కాంస్యం పతకాలు సాధించారు. విజయాన్ని పురస్కరించుకుని సోమవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తమ ఛాంబర్ లో విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.నేషనల్ కు సెలక్టయిన క్రీడాకారులు అక్కడ కూడా ప్రతిభ కనబరచి పతకాలు సాధిస్తూవిజయపరంపర కొనసాగించాలని ఆయన అన్నారు. క్రీడాకారుల విజయాలు పోలీస్ శాఖలో స్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. క్రీడలు శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని, క్రీడా స్ఫూర్తి పోలీస్ అధికారుల మధ్య ఐక్యతను పెంపొందించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు.క్రీడాకారులు తమ కృషి మరియు పట్టుదలతో సాధించిన విజయాలు పోలీస్ శాఖకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేయాలని తమ వంతు సహాయ సహకారాలు వుంటాయని తెలిపారు.కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, ఆర్.ఐలు భాస్కర్,అనిల్, ఆర్.ఎస్.ఐ శేఖర్, సునందా తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న జరగబోయే లక్షడప్పులు.. వేల గొంతులు'కార్యక్రమం విజయవంతం చేయండి




### మిట్టపల్లి సురేందర్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన, ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ సంఘాల నాయకులు

తొర్రూర్ ఫిబ్రవరి 03మేజర్ న్యూస్ (సూర్య):ఏబిసిడి వర్గీకరణకై మాదిగలు మాదిగ ఉపకులాలు చేసిన పోరాటపాటిమాకు, ఆగస్టు 1, 2024 సుప్రీంకోర్టు,ఎస్సీ వర్గీకరణ అమలు చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని వెలువరించిన తీర్పును వెంటనే అమలు చేయాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఈ నెల 7 న హైదరాబాదులో జరిగే 'లక్ష డప్పులు.. వేల గొంతులు' మాదిగల భారీ ప్రదర్శనకు మాదిగలు మాదిగ ఉప కులాలు తరలిరావాలని సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేందర్ మాదిగ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 7 నాడు జరిగే లక్ష డప్పులు.. వేల గొంతులు మహా ప్రదర్శనను తొర్రూర్ మండలం నుంచి వేలాదిగా డప్పులతో బయల్దేరి విజయవంతం చెయ్యాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగల ఆకాంక్ష ఫలించిందని భావించామని, అయితే కొందరు స్వార్ధపరులు బహిరంగంగా వ్యతిరేకించడం సరైనది కాదన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే దుష్టశక్తుల గుండెల్లో మాదిగ డప్పుల మోతలతో ఉక్కిరిబిక్కిరి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాటమ్మ రాంబాబు, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు, సోమారపు ఐలయ్య మాదిగ, దళిత రత్న గుండాల నరసయ్య, మాదిగ తొర్రూర్ , మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాదిగ, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ మాదిగ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, వేల్పుల రమేష్ మాదిగ బచ్చలి వెంకన్న వేల్పుల వెంకన్న మాదిగ ఎం వి ఎఫ్ సీనియర్ నాయకులు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ, వెంకన్న మాదిగ, వెల్తూరి పూర్ణచందర్ మాది మల్లేష్ మాదిగ, ధర్మారపు నాగయ్య మాదిగతదితరులు పాల్గొన్నారు.

# ఓమ్ని మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సహాయ సహకారాలతో స్థాపించిన ఆసరా స్టోర్ ను ప్రారంభించిన జక్కుల రవీందర్ యాదవ్



కాజీపేట ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని సోమిడి గ్రామం బొడ్రాయి దగ్గర ఓమ్ని మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహాయ సహకారం మరియు డార్కస్ ఆర్గనైజేషన్స్ భాగస్వామ్యంతో ఆసరా స్టోర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 62 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ హాజరై మంగళ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓమిని మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు డార్కస్ ఆర్గనైజేషన్ వారి భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ఆసరా స్టోర్ ను హనుమకొండ జిల్లాలోని మొదటగా కాజీపేట మండలం 62వ డివిజన్ సోమిడి ప్రాంతంలో నా ద్వారా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. తెలంగాణలోనే కాదు, భారతదేశంలోనే ముట్ట మొదట ఆసరా స్టోర్ ను వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని 62వ డివిజన్ సోమిడి గ్రామంలో ప్రారంభించడం ఆనందంగా ఉంది అని, ఆసరా స్టోర్ అనేది నేరుగా రైతుల నుంచి సేకరించిన వివిధ రకాల ధాన్యాలను శుద్ధిచేసి మార్కెట్ రేట్ కంటే తక్కువ గా ఈ స్టోర్ లలో గ్రామ ప్రజలకు లభిస్తుందని, ఆసరా స్టోర్లను వాడ వాడల స్థాపించి నిరుద్యోగ యువతులకు ఉద్యోగ భృతిని కల్పిస్తూ మహిళల అభివృద్ధి కొరకు సహాయ సహకారాలు ఓమిని మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు అందించాలని అన్నారు. ఇంకా ఎవరైనా ఆసరా స్టోర్లను స్థాపించడానికి ఓమిని మార్క్ వారిని సంప్రదిస్తే వారే మీకు ఒక స్టోర్ ను ఏర్పాటు చేయడం దగ్గర నుండి ముడి సరుకులు, సీసీ కెమెరాలు, కంప్యూటర్, ఫర్నిచర్ దగ్గర నుండి కంపెనీ వారే సమకూరుస్తారని నిరుద్యోగ యువతలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వశక్తి మీద సమాజంలో గొప్పగా ఎదగాలని జక్కుల రవీందర్ యాదవ్ అన్నారు. సోమిడి ప్రాంతంలో ఆసరా స్టోర్ ను స్థాపించిన నవనీత మాట్లాడుతూ ఆసరా స్టోర్ లలో రైతులు, మహిళలు వారి వస్తువులను నేరుగా అమ్ముకోవడానికి మరియు వ్యాపారం చేసుకోవడానికి సహాయపడుతుందని, దాదాపుగా మార్కెట్ ధరకే పొందవచ్చు, అలాగే మహిళలు మార్కెటింగ్ సదుపాయాల వల్ల వాళ్ల ఆదాయ స్థాయి పొందడానికి ఎంతో సహాయపడుతుంది. భారతదేశంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో, తెలంగాణ రాష్ట్రంలో కాజీపేట మండలంలో ఇది మొట్టమొదటి ఆసరా స్టోర్ ను నా ద్వారా ఓమిని మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్రారంభించడం నాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఓమ్ని మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బైరెడ్డి మాట్లాడుతూ భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం సోమిడి గ్రామంలో మొట్టమొదటి అసరా స్టోర్ ను నేడు ప్రారంభించుకోవడం జరిగింది. ఈ ఆసరా స్టోర్ లో తెలంగాణ రాష్ట్రంలో మహిళలు తయారు చేసినటువంటి వస్తువులు అమ్ముకోవడానికి సరైన ప్లాట్ఫారం అని, ఈ ఆసరా స్టోర్ ద్వారా మహిళలు తయారుచేసినటువంటి ఉత్పత్తులను జీరో కాస్ట్ ప్రాఫిట్ తోనే అమ్ముకోవడం ద్వారా దాని నుంచి వచ్చే లాభాలను నేరుగా ఎవరైతే మహిళా తయారు చేసిన ఉత్పత్తులను వారికి లాభం పొందినట్లుగా సహాయ సహకారాలు అందిస్తాము అని అన్నారు. ఓమిని ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ రాజేష్ బాబు మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలు ఉన్నతమైన క్వాలిటీ కి సంబంధించి ఉత్పత్తులు కొనలేని వారికి కూడా ఆసరా స్టోర్స్ లో తక్కువ ధరకే పొందుపరచడం జరిగింది. అంతేకాకుండా రైతులను నిరుద్యోగులను కూడా ప్రోత్సహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆసరా స్టోర్ మిత్ర ఆలేటి నవనీత సురేందర్, మహిళా సంఘాల నాయకురాళ్లు, గ్రామ ప్రజలు, ఎన్జీవో ప్రతినిధులు హాజరయ్యారు.

# గెలుపు ఓటములు సహజం

## ధర్మసాగర్ ఎస్ఐ నరసింగరావు

## ధర్మసాగర్ క్రికెట్ విజేత శ్రీ చంద్ర టీం



ధర్మసాగర్ ఫిబ్రవరి 3 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ గ్రామస్థాయి క్రికెట్ పోటీల్లో ఎనిమిదిలు పాల్గొని పోటీ పడగా శ్రీ చంద్ర టీం మొదటి బహుమతి సాధించిందని నిర్వాహకుడు గుర్రపు ప్రసాద్ తెలిపారు. సోమవారం జరిగిన బహుమతి ప్రధాన ఉత్సవంలో స్థానిక ఎస్సై నర్సింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని ట్రోఫీలను గెలుపొందిన విజేతలకు బహుకరించారు. మొదటి బహుమతి పొందిన టీంకు 10000 రూపాయలు రెండవ బహుమతి పొందిన విజేతలకు 5000 రూపాయలు నగదు అందించి, ట్రోఫీలను ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగ ఏర్పాటుచేసిన సమావేశంలో గుర్రపు. ప్రసాద్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం కల్పించడం తో పాటు శరీర దారుఢ్యాన్ని పెంచుతుందని అన్నారు. సహజంగా క్రీడాకారుడైన గుర్రపు ప్రసాద్ షటిల్ క్రీడలో జాతీయ స్థాయిలో పాల్గొని అనేక బహుమతులు పొందిన అనుభవంతో గ్రామస్థాయిలో తన వంతుగా ఏదో ఒకటి చేయాలని ఆలోచించి ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. రాబోయే మూడు నెలల్లో ఇదే స్ఫూర్తితో మండల స్థాయి క్రీడలను సైతం నిర్వహించ తలపెట్టినట్లు ఆయన తెలిపారు. క్రీడల కంటే ముఖ్యం యువతలో ఐకమత్యాన్ని పెంచడమే ధ్యేయంగా ఇలాంటి పోటీ నిర్వహించాలని తలంపు వచ్చినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో అనేక మంది యువతీ యువకులు క్రీడలపట్ల మక్కువ ఉన్న సరైన వేదిక లేక వారి ప్రతిభ పాటలను చూపించుకోలేకపోతున్నారని అన్నారు. క్రికెట్ తో పాటు మరికొన్ని క్రీడలను నిర్వహిస్తే యువతీ యువకులకు కాలక్షేపంతో పాటు వ్యాయామం చేసినట్లుగా ఉంటుందని అన్నారు. క్రీడల పట్ల మక్కువ ఉన్న యువకులు ఒకటిగా చేరి ప్రతి క్రీడను జట్లుగా ఏర్పరచుకొని నిరంతరం సాధన చేస్తే విజయాలు సొంతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ ఎస్ ఐ నరసింగరావు తో పాటు గుర్రపు ప్రసాద్ పాల్గొని బహుమతి ప్రధానం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ బొడ్డు లెనిన్, మాజీ ఉపసర్పంచ్ మహమ్మద్ యాసీన్, నంగునూరు వేణు, ఇస్మాయిల్, అనిల్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్, ముజ్జు, చందు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం... నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్.....తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపించిన కేంద్ర ప్రభుత్వం :- రవీందర్ జక్కుల



కాజీపేట ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ (సూర్య) ఏ.ఐ.సీ.సీ, పి.పి.సి.సి పిలుపుమేరకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ కాజీపేట కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, కేంద్ర బడ్జెట్ తీర్మానాన్ని తీవ్రంగా ఖండిస్తూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని, తెలంగాణకు సంబంధించిన భారతీయ జనతా పార్టీ నాయకులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ మంత్రుల పదవులు గా ఉండి కూడా తెలంగాణ ప్రాంతానికి సరైన బడ్జెట్ ను తీర్మానించకపోవడం సిగ్గుచేటని జక్కుల రవీందర్ యాదవ్ అన్నారు. వెంటనే వారి పదవులను కేంద్రంలో భూస్థాపితం చేసి సామాన్య కార్యకర్తల వారు ఇద్దరు తెలంగాణకు తిరిగి రావాలని జక్కుల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ బత్తిని శ్రీనివాసరావు, ఇవి శ్రీనివాసరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజిత్ ఖాన్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ, సయ్యద్ రజాలి, డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్, నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, మామిండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ అంకుష్, పంక సంపత్, నాయిని లక్ష్మారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, రాజ్ కుమార్, పులి రాజు, ఊర వెంకట్, మార్క విజయ్, సారంగం, కుర్షిత్, నలుబిటు సతీష్, చీకటి ఆనంద్, డాక్టర్ శ్రావణ్, నల్ల సత్యనారాయణ, ధనుంజయ్, కోన శ్రీకర్, జాఫర్, హరి సింగ్, ఆరూరి సాంబయ్య, మేరీ, మున్ని, సుగుణ, అనిల్, లహరి, రేవతి, సుకన్య, శ్వేత, ఓరుగంటి పూర్ణ, మనోహర్, రమేష్, దుర్గ, రవి, కొండ నాగరాజు, ఆంజనేయులు, తవటం రవీందర్, రాజేశ్వరి, వీరితోపాటు జిల్లా స్థాయి నాయకులు, అనుబంధ సంఘాలు, మేధావులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుష్ఠు వ్యాధి అవగాహన కార్యక్రమం




కురవి పిబ్రవరి 3,మేజర్ న్యూస్ (సూర్య):బలపాల పి హెచ్ సి పరిధి లోని మొగిలిచర్ల సబ్ సెంటర్ నందు స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి కుష్టి వ్యాధి ఎలా వ్యాప్తి,నివారణ,జాగ్రత్త పలు అంశాలతో కూడిన కరపత్రాలని ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం ఎల్లయ్య మాట్లాడుతూ లక్షణాలు గల ప్రతి ఒక్కరు ప్రతి సోమవారం బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి డాక్టర్ ని సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు.కార్యక్రమంలో పిహెచ్ఎన్. సిహెచ్. శోభ. హెల్త్ అసిస్టెంట్ జెట్టి అరుణ దేవి .ఆశ. పి. కృష్ణవేణి .బి. పూరి. సిహెచ్. కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ కె స్కూల్ లో వసంత పంచమి వేడుకలు



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 03(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని ఎస్ ఆర్ కె లీడ్ స్కూల్ లో వసంత పంచమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, వచ్చే విద్యా సంవత్సరం 2025-26 నుంచి పాఠశాలను అప్ గ్రేడ్ చేయనున్నట్లు తెలిపారు. సరస్వతి దేవి కటాక్షం అందరిపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం పలువురు విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వేద పండితులు కోటేశ్వర చారి, ఉపాధ్యాయులు కవిత, ఉమామహేశ్వరి, శృతి, సంధ్య, లావణ్య, అశ్విని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.
ఎస్ ఆర్ కె స్కూల్ లో వసంత పంచమి వేడుకలు

## కార్యకర్తల కుటుంబాన్ని పరామర్శించిన తాళ్లూరి.గంగాధర్





డోర్నకల్ 03 ఫిబ్రవరి:మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన కార్యకర్తల కుటుంబాలని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి.గంగాధర్ మండలంలోని దుబ్బతండా లో భాష కుటుంబాన్ని కన్నెగుండ్లా లో బుచ్చిరాములు కుటుంబాన్ని పరామర్శించిన ఆర్థిక సహాయం అందించారు.ఆయన మాట్లాడుతూ తాళ్ళూరి బాబు వారసుడిగా నిత్యం మీ అందరికీ అందుబాటులో ఉంటూ ఆయన ఆశయాలను మన అందరం కలిసి ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇస్లావత్ వెంకన్న ,బానోత్.శంకర్,రవి కన్నెగుండ్ల నాయకులు గడ్డం.బాబు,తోట సతీష్,గడ్డం.శ్రీనివాస్, డోర్నకల్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల రాజు,సపావత్ శ్రీధర్ ,అభిలాష్ బుల్లెట్ వెంకట్ ,బుర్గుపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకాయలపాటి రామారావు, ఎడమ కంటి రవి, డోర్నకల్ పట్టణ మాజీ వార్డ్ మెంబర్ నజీర్ పాషా తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ






ఇనుగుర్తి, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ (సూర్య): వసంత పంచమి సందర్భంగా సోమవారం 1993-1994 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన సరస్వతి దేవి విగ్రహానికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.అందులో భాగంగా బొబ్బిలి మహేందర్ రెడ్డి పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు ఏకాగ్రతతో కష్టపడి చదివి పరీక్షల్లో అత్యున్నత మార్కులను సాధించి ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు మరియు పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.పదవ తరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కుల సాధించిన వారికి ఇంటర్మీడియట్ పై చదువులకు అయ్యే ఫీజులో 50% రాయితీ కల్పిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పోతుల ప్రేమ్ చందర్,అనుమాండ్ల యాకుబ్ రెడ్డి,కొలిపాక నారాయణ,ఎండీ అమీర్,పెద్దూరి రమేష్,సామల వెంకన్న,బైసా ఉపేందర్,నాగేంద్ర చారి మరియు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి...

## డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన. దండు సుధాకర్



నడి కూడ ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్:నడికుడ మండలం సర్వపూర్ గ్రామానికి చెందిన దండు సుధాకర్ పరకాల డిపో మేనేజర్ కి సర్వాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దండు సుధాకర్ మాట్లాడుతూ వెనుకబడిన మారుమూల గ్రామాలలో అటవీ ప్రాంత గ్రామాలలో బస్సు సౌకర్యాన్ని కల్పించిన నేటి రోజులలో పరకాల నుండి కూత వేటు దూరంలో ఉన్న సర్వాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం వలన ప్రజలుకు అనేక రవాణా సమస్యలు ఏర్పడుతున్నాయి అని అన్నారు. సానుకూలంగా స్పందించిన పరకాల డిపో మేనేజర్ ప్రస్తుతం ఉన్న వెసులు బాటు తనాన్ని దృష్టిలో ఉంచుకొని అతి తక్కువ రోజులలో సర్వపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దండు సుధాకర్ డిపో మేనేజర్ కు కృతజ్ఞతలు తెలియ చేశారు.

# పేద ప్రజలకి ప్రాణం పోసే ఒక్క పథకం లేని కేంద్ర బడ్జెట్



## ధర్మసమాజ్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి. బుస్స తిరుపతి మహారాజ్

నడి కూడ ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్:భారత పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025 - 26 కేంద్ర బడ్జెట్ లో మెజార్టీ ప్రజలైన పేదలు కార్మికులు బలహీన వర్గాల ప్రజలకి తీవ్ర అన్యాయం జరిగిందని ధర్మ సమాజ్ పార్టీ నడికూడ మండల ప్రధాన కార్యదర్శి బుస్స తిరుపతి కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించాడు. సోమవారం నడికుడ మండలం కంటాత్మకూరు గ్రామంలో పార్టీ సమావేశం ఏర్పాటు చేసి బడ్జెట్ గురించి మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి ఉపయోగపడే ప్రభుత్వ విద్యారంగానికి మొత్తం బడ్జెట్ లో 2.53% మాత్రమే కేటాయించారు. ఇది గత సంవత్సరం కన్నా తక్కువ కావడం గమనార్హం. ప్రతి ఏటా విద్యారంగానికి నిధులు తగ్గిస్తూ బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన విద్యను దూరం చేస్తున్నారు. వైద్య రంగానికి మొత్తం బడ్జెట్లో 2% మాత్రమే కేటాయించి పేద ప్రజలకు కార్మికులకు ప్రభుత్వం మెరుగైన వైద్యాన్ని అందకుండా వారి మరణాలను బలి తీసుకుంటుంది ఈ ప్రభుత్వాలు, విద్య, వైద్య రంగాలలో ప్రైవేట్ కార్పొరేట్ రంగాలను ప్రోత్సహించే విధంగా ఈ కేంద్ర బడ్జెట్ రూపొందించారు. గ్రామీణ కూలీలకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకానికి, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి, గ్రామీణ వ్యవసాయ రంగానికి నిధులు, పెంచకపోవడం దేశ వినాశనానికి సూచిక, పిడిఎస్ పథకం ద్వారా పేదలకు పోషకాహార పదార్థాలు, నిత్యవసర సరుకులు, ఇవ్వడానికి బడ్జెట్లో సబ్సిడీ ఏమాత్రం పెంచలేదు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు కార్మికులకు ఉపాధి కల్పించే బయ్యారం ఉక్కు పరిశ్రమకు ఈ బడ్జెట్లో తీవ్ర అన్యాయం చేశారు. ప్రజలకు మౌలిక సదుపాయాలైన రోడ్లు, త్రాగునీరు, విషయంలో సరిపడ నిధులు కేటాయించలేదు. పేదలను కార్మికులను బలహీన వర్గాలను విస్మరించి పేద ప్రజల నోట్లో మట్టి కొట్టింది ఈ కేంద్ర ప్రభుత్వం అని బుస్స తిరుపతి మండిపడ్డారు.

# తాడిచెట్టు పై నుండి పడిన గీత కార్మికుడు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 3,మేజర్ న్యూస్ (సూర్య ): చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామము లో ఉదయం వృత్తిరీత్యా తాడిచెట్లు ఎక్కడానికి వెళ్లి తాటిచెట్టు పై నుండి మోకుజారి పొలంలో క్రింద పడి గాయపడిన మండ నరేందర్ గౌడ్ అనే వ్యకి. స్థానికులు గమనించి ప్రథమ చికిత్స చేయించి అనంతరం ఆస్పత్రికి తరలించారు. గౌడన్నలకు సేఫ్టీ కిట్లు పంపిణీ చేస్తే ఈ ప్రమాదం జరిగేది కాదని, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు గీత కార్మికులకు సేఫ్టీకిట్లు అందించాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కండి

## సైకాలజిస్ట్ పోగు అశోక్.



శాయంపేట, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ సూర్య : రాబోయే వార్షిక పరీక్షలకు విద్యార్థులందరు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పోగు అశోక్ పిలుపునిచ్చారు. శాంపేట మండల కేంద్రంలో పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ఉచిత మోటివేషనల్ కౌన్సిలింగ్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా సైకాలజిస్ట్ పోగు అశోక్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల,పాఠశాలను సందర్శించి విద్యార్థులకు వివిధ రకాల సూచనలిస్తూ పరీక్షలంటే భయం ఉండకూడదని కాలాన్ని అర్థం చేసుకుంటూ పొదుపుగా వాడుకుంటూ వృధా చేయకుండా సిలబస్ ను రివిజన్ చేయాలన్నారు.అదే విధంగా ఆశావాహ దృక్పథంతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి అని , రాబోయే పరీక్షలలో కచ్చితంగా మంచి మార్కులను సాధించగలమన్న విశ్వాసం, ముందుగా మీ మీద మీకు నమ్మకం ఉండాలని సూచిస్తూ 'టైం మేనేజ్మెంట్' 'ఎగ్జామ్స్ ఫోబియా-స్ట్రెస్' లాంటి వివిధ అంశాలపై విద్యార్థులకు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రజని మాట్లాడుతూ ఇలాంటి కౌన్సిలింగ్ మోటివేషన్ శిక్షణ వలన విద్యార్థులలో భయం పోయి ఎగ్జామ్స్ కు ధైర్యంగా ప్రిపేర్ అవుతారని, ఇలాంటి కార్యక్రమాలను తరచుగా విద్యాసంస్థలలో నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశ్రీ ,గీత, స్వప్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుని కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక సాయం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 03(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన కొక్కిస రాజు గౌడ్(36) ఇటీవల తాటి చెట్టు పై నుంచి పడి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబానికి అండగా గ్రామస్తులు కలిసి స్వచ్ఛందంగా ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామస్తులు సేకరించిన రూ.27,900 సోమవారం అందించారు. మృతుని ఇంటికి వెళ్లి పరామర్శించి, సానుభూతి తెలిపారు

## బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 03(మేజర్ న్యూస్ సూర్య):కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని, బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలకు, ఎన్డీఏ భాగస్వామ్య పాలిత రాష్ట్రాలకే దక్కాయని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ అన్నారు. మండలంలోని ముల్కనూరులో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతం ఉన్నప్పటికీ ఆమేరకు నిధులు కేటాయించలేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో వేల కోట్ల రూపాయలు కేంద్రానికి వెళ్లాయని గతంలో కంటే 12శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రం పై చిన్న చూపు చూశారని మండి పడ్డారు. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చినా కేంద్ర ప్రభుత్వం వారికి తీరని ద్రోహం చేసి చెవుల్లో పువ్వులు పెట్టిందని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి తెలంగాణ ప్రజలు తగిన గుణం పాఠం చెబుతారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు బండి సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ వివక్ష చూపడం సరికాదు



డిసిసి ఉపాధ్యక్షులుబాలాజీ నాయక్

కేంద్ర ప్రభుత్వ వివక్షతను నిరసిస్తూ ప్రధాని దిష్టిబొమ్మ

దగ్ధంచేసినకాంగ్రెస్ నాయకులు

నెల్లికుదురుఫిబ్రవరి 3 మేజర్ న్యూస్(సూర్య) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రంపైబిజెపి వివక్ష చూపడంసరికాదని డిసిసి ఉపాధ్యక్షులుగుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వతీరును నిరసిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దాహనం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూమన రాష్ట్రం నుండి8 మంది ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా మన రాష్ట్రానికి గుండు సున్న చూపారని,మన రాష్ట్రం నుంచి కేంద్రానికి వేల కోట్లు టాక్స్ రూపంలో చెల్లించినప్పటికీ కనీస మౌలిక సదుపాయాల కల్పనకునిధులు మంజూరు చేయకపోవడంవారి పనితనానికి నిదర్శనంఅని ఎద్దేవా చేశారు.బిజెపి పాలిత రాష్ట్రాలకు ఎన్డీఏ కూటమి ప్రాంతాలకుఅధిక నిధులు కేటాయించడం సరికాదని,ఎన్నికల సమయంలో ఆయా రాష్ట్రాలకు అధిక నిధులు ఇచ్చిపెడరల్ వ్యవస్థలను అవహేళన చేశారనిఅన్నారు.బిజెపి ప్రభుత్వ తీరు మారకపోతేరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ

# పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా బస్వరాజు



అంతు చిక్కని వ్యూహంతో పార్టీలో తన మార్క్

అసమ్మతి వర్గాన్ని అక్కున చేర్చుకునే ప్రయత్నం సఫలం

మొన్న కొండాపై అసమ్మతి గానం

నేడు ఎమ్మెల్సీ ది వార్నింగ్ గాలం

తూర్పు కాంగ్రెస్ రాజకీయ లపై అధిష్టానం దృష్టి పెట్టాలి

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి3 మేజర్ న్యూస్(సూర్య)రైతు పండించే పంట పొలాలకు పైర గాలి తాకి సేను సెలకలు పచ్చగా విరసిల్లినట్టు వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య చురుగ్గా వీస్తున్నాడనే విషయాన్ని చెప్పకనే చెప్పుతున్నట్లుగా ఉందని తూర్పు రాజకీయాల్లో చర్చ సాగుతుంది. నిన్నకాక మొన్న జరిగిన కాశిబుగ్గ కూడలిలో జిల్లా అధ్యక్షులు, పార్టీ నాయకులతో కలిసి మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు, నేడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున తూర్పు కాంగ్రెస్ నాయకులతో కలిసి పోచమ్మ మైదన్ సెంటర్ లో చేసిన నిరసనలతో నిజంగానే పార్టీ కార్యకలాపాలతో తన మార్క్ వేసుకుంటున్నారని కాంగ్రెస్ శ్రేణులే చర్చించుకుంటున్నారు. కొండా దంపతులు తూర్పు నియోజకవర్గం లో పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండటంతో అదే అదునుగా భావించిన సారయ్య అధిష్టానం అండదండలతో ప్రత్యేక రాజకీయ వ్యూహంతో తూర్పులో దూకుడు పెంచాడని జిల్లాలోని రాజకీయ విశ్లేషకులు, తూర్పు సీనియర్ నాయకులు చెబుతున్నారు. కొండా దంపతులు పార్టీ కోసం కష్టపడ్డ వారికి ప్రాధాన్యమిస్తలేరని గతంలో సోషల్ మీడియా వేదికగా మహాటంగనే జరిగిన అసంతృప్తులను అక్కున చేర్చుకొని తూర్పు రాజకీయాల్లో తన బలం పెంచుకుంటున్నారు. ఏనుమాముల మార్కెట్ కమిటీ ఎన్నిక పై కొండా వర్గం రహస్య సమావేశం ఏర్పాటు చేసి అసమ్మతి గానం వినుపిస్తున్న తరుణంలో, కేంద్ర బడ్జెట్ పై నిరసన కార్యక్రమాల్లో దూరంగా ఉన్న కార్పొరేటర్ల పై, నాయకులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సారయ్య వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తానంటూ వెల్లడించి వార్నింగ్ తో గాలం వేస్తున్నారా..! అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా వరంగల్ తూర్పు రాజకీయాల్లో జరుగుతున్న అంతర్మధన రాజకీయ చీలికకు అవకాశానికి తావు లేకుండా అధిష్టానం దృష్టి పెట్టి ప్రతి పక్షాల విమర్శలకు వేలెత్తి చూపే ప్రయత్నం రాకుండా చూడాలని కాంగ్రెస్ శ్రేణులు అబిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఫిబ్రవరి 7నచలో హైదరాబాద్



లక్ష డప్పులు.. వేల గొంతులుకార్యక్రమాన్ని

జయప్రదంచేయాలి

కురవి పిబ్రవరి 3,మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండల ఎం ఆర్ పి ఎస్.నాయకులు కురవి మండల కేంద్రంలో ఎంఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు.వెంపటి శీను మాదిగ ఆధ్వర్యంలో సోమవారం లక్ష డప్పులు వేల గొంతులు పోస్టర్ ఆవిష్కరణ.కార్యక్రమం నిర్వహించారు ..ఈ సందర్భంగా ఎం ఆర్ పి ఎస్. మండల అధ్యక్షులు.వెంపటి శీను మాదిగ. మండల ఇంచార్జ్ మిరియాల శ్రీనివాస్ మాదిగ. ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ.. మండల ప్రధాన కార్యదర్శి.. మేడి ప్రశాంత్ మాదిగ జిల్లా సీనియర్ నాయకులు. దైద భద్రయ్య మాదిగ, కిన్నెర మల్లయ్య మాదిగ, సంయుక్తం గా ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ.. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు.. వేల గొంతులుకార్యక్రమాన్ని జయప్రదంచేయాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్కరు ఇంటి నుండి డప్పు తీసుకొని పిబ్రవరి 7న హైదరాబాద్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు. బొల్లం అనిల్ కుమార్ మాదిగ.. మండల అధికార ప్రతినిధి.కందిపాటి వెంకటేష్ మాదిగ.. జిల్లా సీనియర్ నాయకులు.. ఇరుగు వెంకన్న మాదిగ.. ఇరుగు సత్యం మాదిగ... ఇరుగు భద్రయ్య.. మాదిగ హమాలీ యూనియన్ అధ్యక్షుడు.. బొల్లం ఉప్పలయ్య మాదిగ... గ్రామ నాయకులు వెంపటి సైదులు,వెంపటి ఉదయ్, మేడి ప్రవీణ్.. బొల్లం విజయ్ బొల్లం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణ మాఫీ,బోనస్ అందరికి వర్తింప చేయాలి

### నర్సంపేట రూరల్ బి ఆర్ ఎస్ మండల పార్టీ డిమాండ్



నర్సంపేట ఫిబ్రవరి 3,మేజర్ న్యూస్ (సూర్య ):తెలంగాణ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని , రుణ మాఫీ, వరి ధాన్యం కి బోనస్ రైతులందరికీ రూరల్ అద్యక్షుడు నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. నర్సంపేట రూరల్, బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అధ్వర్యంలోఏర్పాటు చేసిన పత్రిక సమావేశం మాట్లాడుతూ ప్రభుత్వం రైతు ఋణ మాఫీ అని చెప్పి కొందరి రైతులకే చేసిందని, రూ,42 వెల కోట్లు ఋణ మాఫీ చేసేది ఉండగా కేవలం రూ,18 వెల కోట్లు మాత్రమే చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుంది అని విమర్శించారు. ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే మిగిలిన రైతులందరికీ ఋణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వం వరి ధాన్యం కు బోనస్ ఇస్తామని చెప్పి కొందరి కీ మాత్రమే బోనస్ డబ్బులు ఇచ్చారు అని మిగిలిన రైతులకు వెంటనే బోనస్ డబ్బులు విడుదల చేయాలనీ లేదంటే రైతులతో కలిసి ప్రత్యక్ష పోరాటం చేస్తామని హెచ్చరించారు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,కొమల్ల గోపాల్ రెడ్డి,మోతే పద్మ నాభ రెడ్డి,మోటూరి రవి,కందుల రాజీ రెడ్డి,లకిడే రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.

## ప్రమాద వశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

### -దంతాలపల్లి లో ఘటన,

### మతిస్థిమితం లేని వ్యక్తి గా గుర్తింపు

### - ఎస్సై పిల్లల రాజు



దంతాలపల్లి ఫిబ్రవరి03 (సూర్య న్యూస్)మండల కేంద్రంలో బావిలో పడి వ్యక్తి మృతి చెబుదినట్లు దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తెలియజేశారు,వివరాల్లోకి వెళితే మృతుడు నాగిరెడ్డి రఘునాదం,68 సం.లు,కొత్తూరు గ్రామం, మరిపెడ మండలం గా గుతించారు,గత 20 సంవత్సరాల క్రితం నుండి, తన కుటుంబంతో ఉండకుండా,విడిగా దంతాలపల్లి లోనే ఉంటున్నాడుని,ఇతనికి మానసిక పరిస్తితి కూడా సరిగా లేదు,సోమవారం ఉదయం దాంతలపల్లి గ్రామ శివారులో ఎళ్ళు సోమిరెడ్డి వ్యవసాయ బావిలో ఏదో మృతదేహం ఉండగా,అది గమనించిన స్థానికులు పోలీస్ స్టషన్ కు సమాచారాన్ని అబడిగించారు అట్టి మృతడి శవాన్ని నాగిరెడ్డి రఘునాదంగా గుర్తించి, మృతుని కుటుంబ సభ్యులకి సమాచారం ఇవ్వడం జరిగింది మతిస్థిమితం సరిగా లేక, ప్రమాదవశాత్తు బావిలో పడి చనిపోయిఉండవచ్చును అని, మృతుడు కూతురు అయిన కంసని సునీత దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మీరిచ్చిన హామీలైన అమలు చేయండి



కాజీపేట ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ (సూర్య) కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు ఇకనైనా అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. కాజీపేట లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సంఘం రాష్ట్ర సదస్సు నిర్వహించి 22 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చామని, ఏడాది కాలంలో ఎన్నోసార్లు మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇచ్చామని, గీత కార్మికుల ప్రమాద నివారణకు పదివేల సేఫ్టీ కీట్టులు తప్ప ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియా ఏడాది నుండి ఇవ్వడం లేదని మేనిఫెస్టోలో మాత్రం నెల రోజుల లోపు ఇస్తామని చెప్పారని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ చేసిన కాటమయ్య రక్షణ కవచం ఈ ఐదు నెలల కాలంలో పదివేల హిట్ లను మాత్రమే పంపిణీ చేశారని, మిగతా వృత్తి చేసే వారందరికీ కూడా ఇవ్వాలన్నారు. నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్, టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని, నందనములోని ప్రాజెక్టు ను వెంటనే ప్రారంభించాలని అన్నారు. ప్రమాదానికి గురయ్యే వారికి టాడి కార్పొరేషన్ నుంచి ఇచ్చే ఆర్థిక సహాయం నిలుపుదల చేశారని, వీటిని యధావిధిగా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని, ఏజెన్సీ ఏరియాలోని సొసైటీలను పునరుద్ధరించాలని, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం పెడతామని, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని, వృత్తి పెన్షన్ 4 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని లేని పక్షంలో భవిష్యత్ లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని మేకపోతుల వెంకటరమణ హెచ్చరించారు. అనంతరం ఇటీవల ప్రమాదానికి గురైన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసయ్య గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తాళ్లపల్లి నరసయ్య, మెరుగు వీరస్వామి, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు కోతి సాంబరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగపురి రాజయ్య, సదానందం, కాజీపేట మండలం అధ్యక్షుడు మూడో రాజేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాల కలల బడ్జెట్



### అన్నివర్గాల ప్రజలకు వారి

### సమస్యలు పరిష్కరించేలా ఈ బడ్జెట్

హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య:మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు ప్రధాని మోదీ నాయకత్వంలో రూపొందించిన బడ్జెట్ 2025 - 26 లో ₹12 లక్షల రూపాయల వార్షిక ఆదాయం పై పన్ను రద్దు చేస్తూ ప్రకటించినందుకు బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ముఖ్య అతిథిగా బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు రావు పద్మ రెడ్డి, రాష్ట్ర నాయకులు డా పగడాల కాళి ప్రసాద్ హాజరైయ్యారు.ప్రజలలో కాంగ్రెస్ పై వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి కొత్త నాటకానికి కాంగ్రెస్ పార్టీ తరలేపిందని రావు పద్మ రెడ్డి ధ్వజమెత్తారు.ప్రజా సంక్షేమ బడ్జెట్ అందించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేస్తు హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతు ఈదేశాన్ని ఎక్కువ కాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ. ఆ పార్టీ నాయకులు బడ్జెట్ మీద కనీస అవగాహాన లేకుండా మాట్లాడి పరువుపోగొట్టుకున్నారు అని, ఇన్ని సంవత్సరాల పాలన చేసిన కాంగ్రెస్ పార్టీకి దేశ బడ్జెట్ రాష్ట్రాల వారీగా ఉండదు అనే సోయి లేకపోవడం బాధాకరంగా ఉంది అని, దేశ ప్రజల కుటుంబాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పనిచేస్తుంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇటలీ కుటుంబం బాగు కోసం పని చేస్తుంది అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏండ్లు అధికారంలో చేయలేని పనులు ఈరోజు మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం చేస్తుంది అనే అక్కసుతో కాంగ్రెస్ నాయకులు బిజెపి పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు అని, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ ఖజన కాలి అయ్యింది అని బయటకి వెళ్తే ప్రజలు భజన చేస్తారు అని తెలిసి ఈరోజు కొత్త వేషంతో రోడ్ల మీదకు వచ్చారు అని, బీఆర్ఎస్ పాలనను ప్రజలు తిరస్కరించి, మళ్లీ వద్దు అనుకొని గతి లేక కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే, ఒక్క ఏడాదిలోనే కాంగ్రెస్ చేయి ఫ్రాక్చర్ అయింది అని, ఇక బీజేపీని ఎన్నుకోవాలని ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుంది ఫిబ్రవరి16 చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- సీపీఐ( ఏం ఎల్)న్యూ డేమోక్రసీ నాయకులు కామ్రేడ్ ఆలకుట్ల సాయన్న**




దంతాలపల్లి ఫిబ్రవరి03(సూర్య న్యూస్)హైదరాబాద్ బాగ్ లింగంపల్లి పల్లి హెూంకార్ భవన్ లో జరుగబోయే సీపీఐ(ఎం ఎల్) రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని సోమవారం దంతాలపల్లిలో నాయకులు కరపత్రం పోస్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆలకుంట్ల సాయన్న,జాటోతు భిక్షపతి,రమూర్తి,కోమరన్న,రవి,కాలు,మల్లయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలకుంట్ల సాయన్న మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరి స్తూన్నాదని అన్నారు,అధీవాసులకు పోడు భూములకు హక్కులు ఇవ్వడం లో విఫలమైందని విమర్శించారు,కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ప్రతిగటిస్తూ పోరాటాలు చెయ్యాలని ప్రజలు పిలుపు నిచ్చారు,ఈ కార్యక్రమంలో దళితులు, ఆదివాసుల,పేదలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం

## శ్రీ బాలమానసాదేవి సహితద్వాత్రిమ్మర్గణతి దేవాలయానికి భూమి పూజ





దామెర:సూర్య(మేజర్ న్యూస్)దామెరమండలం పులుకుర్తి గ్రామంలో నిర్వహించిన శ్రీ బాలమానసాదేవి సహితద్వాత్రిమ్మర్గణపతి దేవాలయానికి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య,టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్యతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేసిన అనంతరం భూమిపూజ నిర్వహించారు.అనంతరం దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని, మా సహకారంతోపాటు దేవాలయ అభివృద్ధి నిర్వాహకులు సహకరించాలన్నారు. తదనంతరం దేవాలయ నిర్వాహకులకు ఘనంగా శాలువాలతో సత్కరించారు.

# కేంద్ర బడ్జెట్ లో వివక్షపై హనుమకొండలో సిపిఐ వినూత్న నిరసన





## బడ్జెట్ లో తెలంగాణా పట్ల వివక్ష సరికాదు

## బడ్జెట్ విషయంలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాజీనామా చేయాలి

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు**

హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణకు నిధులు తీసుకురావడంలో విఫలమైన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణా పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షపై సోమవారం హనుమకొండ కాళోజీ సెంటర్ లో సిపిఐ నాయకులు చేతిలో చిప్పలతో వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణా పట్ల సవతి తల్లి వైఖరిని ప్రదర్శిస్తోందన్నారు. ఏపీ పునర్విభజన చట్టం అమలును బీజేపీ నిర్లక్ష్యం చేసిందని,నిర్లక్ష్యానికి గురైన కాజీపేట రైల్వే కౌచ్ ఫ్యాక్టరీ,ములుగులోని తెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయానికి నిధులు కేటాయించలేదన్నారు.లక్షలాదిమంది యువకులకు ఉపాధి కల్పించే బయ్యారం ఉక్కు పరిశ్రమ ప్రాజెక్టును మూలకు పడేయడం దారుణం అన్నారు. పెరుగుతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పెరుగుతున్న అసమానతలు, ప్రాంతీయ అసమానతలు భారత ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని ప్రధాన సమస్యలు అయినప్పటికీ బడ్జెట్ వాటిని పరిష్కరించడంలో విఫలమైంది అన్నారు. భారతీయ రూపాయి విలువ మునుపెన్నడూ లేనంత కనిష్ట స్థాయికి పడిపోయిందని, విదేశీ రుణాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ వంటి పథకాలకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, విద్య, వైద్యం, సామాజిక రంగాలకు తగిన కేటాయింపులు లేకపోవడంతో సామాజిక రంగం, అట్టడుగు వర్గాల సంక్షేమం నిర్లక్ష్యానికి గురవుతున్నాయన్నారు.అదే విధంగా, అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం, ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రతి రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం పెరగడం ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తూనే ఉంటుందని, బీమా రంగంలో 100 శాతం ఎఫ్ డీఐలను ఆహ్వానించడంతో ఇప్పటికే దేశంలో సమస్యలు ఎదుర్కొంటున్న ఎల్ఐసీ, జీఐసీలపై ప్రభావం చూపనున్నాయన్నారు. పింఛన్లు, సామాజిక భద్రత, రైతులు డిమాండ్ చేస్తున్న ఎంఎస్పీ వంటి ప్రధాన సమస్యలను బడ్జెట్లో ప్రస్తావించలేదన్నారు. లింగ సమానత్వం, సామాజిక న్యాయ సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం విఫలమైందని, బడ్జెట్ లో పేదరికం శూన్యం అని చెప్పినా వాస్తవానికి దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి సంఖ్య పెరుగుతోందన్నారు. ఇప్పటికైనా తెలంగాణా కు బడ్జెట్ లో సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.జ్యోతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు,యేషబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి,కొట్టెపాక రవి, రాసమల్ల దీనా, బత్తిని సదానందం, కండె నర్సయ్య, ఎదునూరి వెంకట్రాజం, రాజారపు రత్నం తదితరులు పాల్గొన్నారు.బడ్జెట్ లో తెలంగాణా పట్ల వివక్ష సరికాదు

**బడ్జెట్ విషయంలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాజీనామా చేయాలి**
**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు**

హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణకు నిధులు తీసుకురావడంలో విఫలమైన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణా పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షపై సోమవారం హనుమకొండ కాళోజీ సెంటర్ లో సిపిఐ నాయకులు చేతిలో చిప్పలతో వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణా పట్ల సవతి తల్లి వైఖరిని ప్రదర్శిస్తోందన్నారు.

ఏపీ పునర్విభజన చట్టం అమలును బీజేపీ నిర్లక్ష్యం చేసిందని,నిర్లక్ష్యానికి గురైన కాజీపేట రైల్వే కౌచ్ ఫ్యాక్టరీ,ములుగులోని తెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయానికి నిధులు కేటాయించలేదన్నారు.లక్షలాదిమంది యువకులకు ఉపాధి కల్పించే బయ్యారం ఉక్కు పరిశ్రమ ప్రాజెక్టును మూలకు పడేయడం దారుణం అన్నారు. పెరుగుతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పెరుగుతున్న అసమానతలు, ప్రాంతీయ అసమానతలు భారత ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని ప్రధాన సమస్యలు అయినప్పటికీ బడ్జెట్ వాటిని పరిష్కరించడంలో విఫలమైంది అన్నారు. భారతీయ రూపాయి విలువ మునుపెన్నడూ లేనంత కనిష్ట స్థాయికి పడిపోయిందని, విదేశీ రుణాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ వంటి పథకాలకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, విద్య, వైద్యం, సామాజిక రంగాలకు తగిన కేటాయింపులు లేకపోవడంతో సామాజిక రంగం, అట్టడుగు వర్గాల సంక్షేమం నిర్లక్ష్యానికి గురవుతున్నాయన్నారు.అదే విధంగా, అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం, ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రతి రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం పెరగడం ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తూనే ఉంటుందని, బీమా రంగంలో 100 శాతం ఎఫ్ డీఐలను ఆహ్వానించడంతో ఇప్పటికే దేశంలో సమస్యలు ఎదుర్కొంటున్న ఎల్ఐసీ, జీఐసీలపై ప్రభావం చూపనున్నాయన్నారు. పింఛన్లు, సామాజిక భద్రత, రైతులు డిమాండ్ చేస్తున్న ఎంఎస్పీ వంటి ప్రధాన సమస్యలను బడ్జెట్లో ప్రస్తావించలేదన్నారు. లింగ సమానత్వం, సామాజిక న్యాయ సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం విఫలమైందని, బడ్జెట్ లో పేదరికం శూన్యం అని చెప్పినా వాస్తవానికి దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి సంఖ్య పెరుగుతోందన్నారు. ఇప్పటికైనా తెలంగాణా కు బడ్జెట్ లో సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్.జ్యోతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు,యేషబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి,కొట్టెపాక రవి, రాసమల్ల దీనా, బత్తిని సదానందం, కండె నర్సయ్య, ఎదునూరి వెంకట్రాజం, రాజారపు రత్నం తదితరులు పాల్గొన్నారు.

## కన్సల్టెన్సీ అండ్ ట్రావెల్స్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన స్థానిక ఎస్ఐలు



వర్ధన్నపేట.ఫిబ్రవరి03(మేజర్ న్యూస్ సూర్య)ర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన కంజర్ల మహశ్రీ మహేష్ నూతన కన్సల్టెన్సీ%డ% ట్రావెల్స్ మరియు రియల్ ఎస్టేట్లో కార్యాలయాన్ని వర్ధన్నపేట స్థానిక ఎస్ఐ లు చందర్ నాయక్, రాజు గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బొక్కల గణేష్,మాదిగ ఐక్యవేదిక సంక్షేమ సంఘం వ్యవస్థాక వ్యవస్థాపక మరియు రాష్ట్ర అధ్యక్షులు మిద్దెపాక రవన్న జన్ను రాములు వర్ధన్నపేట పదవి డివిజన్ కౌన్సిలర్ మాజీ తుమ్మల రవీందర్ మూడో డివిజన్ మాజీ కౌన్సిలర్ అనిత సత్యం తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ జంగిరి భాస్కర్ జాతీయ అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ , బీసీ సంఘం నాయకులు మామిళ్ల చెన్నయ్య,వర్ధన్నపేట పదవ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండేటి సంపత్ మాజీ డైరెక్టర్ మార్త సారంగపాణి జామా మసీద్ ప్రెసిడెంట్, రాజు ఎండి రహీం, కొండేటి రమేష్ మంజునాద్,బాలకృష్ణ వంశీతదితరులు పాల్గొన్నారు

## కురుమ కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి..

### అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఒగ్గు రాజు,శవల్ల కుమార్





స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 3,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ కురుమ కుల సంఘం మండలాధ్యక్షునిగాపామునూరు గ్రామానికి చెందిన ఒగ్గు రాజు,ప్రధాన కార్యదర్శిగా శివునిపల్లి గ్రామానికి చెందిన శవల్ల కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ అలాగే మున్సిపల్ కౌన్సిలర్ టికెట్లలో ఎక్కువ సీట్లు కేటాయించిన పార్టీలకే మద్దతు తెలిపి వారికే వోట్లువేస్తామన్నారు. కురుమలపై జరుగుతున్న దాడులనుఖండించాలని అలాగేరాజకీయాల్లో రాణించి గొప్ప నాయకత్వ పఠిమతో నాయకులుగా ఎదగాలన్నారు. ఆర్థికంగా, విద్యా వాణిజ్య రంగాల్లో రాణిస్తున్నారని రాజకీయంగా కూడా రాణించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

## రాజధాని టీ ప్యాలెస్ ని ప్రారంభించిన జక్కుల రవీందర్ యాదవ్



కాజీపేట ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట రైల్వే స్టేషన్ ముందుగల ఫుట్ పాత్ పైన అడ్డగోలుగా వెలసిన టిఫిన్, చాయ్ బండ్ల వల్ల ప్రయాణికులకు నిత్యం ఇబ్బందిగా, అసౌకర్యంగా ఉన్న బండ్లను కార్పొరేషన్ సిబ్బంది ఇటీవల తొలగించడం జరిగింది. కాగా, తొర్రూరు ప్రాంతానికి చెందిన బానోతు వేణు అనే వ్యాపారస్తుడు కాజీపేట చౌరస్తాలో ఎస్ ఎస్ ఎస్ కాంప్లెక్స్ లో రాజధాని టి మరియు స్నాక్స్ ప్యాలెస్ ను స్థాపించారు. ఈ రాజధాని టీ ప్యాలస్ ని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొని టెంకాయ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా టి ప్యాలెస్ యజమాని జక్కుల రవీందర్ని శాలువాతో సన్మానించడం జరిగింది.

## మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాజీనామా



జఫర్ గడ్, ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య: జఫర్గడ్ మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రడపాక రాజు తన పదవి సోమవారం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్ కు రాజీనామా లేఖను పంపించినట్లు ఆయన తెలిపారు. వ్యక్తిగత కారణాల వల్ల రజీనామా చేర్చినట్లు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ పటిష్టతకు పని చేస్తానని అన్నారు.

# కార్మిక మహాధర్నా పాల్గొన్న జిల్లా నాయకులు





వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి3 మేజర్ న్యూస్(సూర్య)భవన నిర్మాణ కార్మికుల సమస్యల కోసం హైదరాబాదులో లేబర్ ఆఫీస్ ముందు బిఎస్ఆర్ కేస్ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టడం జరిగింది. బి ఎన్ ఆర్ కె ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న సమక్షం లో చేపట్టిన మహాధర్నాలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి వరంగల్ జిల్లా ఇన్చార్జి వేములకొండ సంపత్, వరంగల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వరంగల్ జిల్లా నుండి కార్మికులు పాల్గొన్నారు. ఈ మహాధర్నా లో కార్మికుల సమస్యలపై ,జరుగుతున్న అన్యాయంపై వారు మాట్లాడారు. కార్మిక శాఖను క్లైమ్ కి సంబంధించిన ఇన్సూరెన్స్ ను ప్రైవేట్ కంపెనీలకు ఇవ్వవద్దని కోరారు. అలాగే వెల్ఫేర్ బోర్డు ను ఏర్పాటు చేసి కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన వృద్ధాప్య కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులు పడుతున్న బాధలను వివరించి సంక్షేమ పథకాలు పెంచాలని, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని హైదరాబాదులోని సంబంధిత లేబర్ ఆఫీసర్లకు కామల్ల ఐలన్న తో కలిసి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబాడి నరసింహస్వామి సంగినేని కృష్ణ ఏండి గౌస్ చిలువేరు శివకుమార్ రాజు పాపయ్య రమేష్ శ్రీను కుమారు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి 1.30 లక్షల ఆర్థిక సహాయం చెక్కు అందజేసిన అధికారులు



ధర్మసాగర్ ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య:మండలంలోని సోమదేవరపల్లి గ్రామానికి చెందిన బూర రాజు ఇటీవల మరణించగా ఆయన మిత్రుడైన గోనెల వేణు కుమార్ కు వాట్సాప్ స్టేట్స్ ద్వారా తెలియపరచి ₹1,30,000 రూపాయలు సేకరించారు, సేకరించిన ఇట్టి మెత్తంను రాజు కుమార్తెలు అక్షిత, వైష్ణవి ల పేర్ల మీద ఫిక్స్డ్ డిపాజిట్ చేయడం జరిగింది. ఆర్థిక సహాయం అందిన విషయం సంచలనంగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో, ఎంపీడీవో సంయుక్తంగా చెక్కును అందజేశారు.అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఏదైనా ఆర్థిక సహాయం అవసరమైన వారు సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలు మహేందర్, తోట కిష్టయ్య, పోలు చంద్రయ్య, గడ్డం రఘు, గోనెల అశోక్, వెంకటేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం





### పేదరికాన్నికాదు.... పేదల్ని నిర్మూలించే బడ్జెట్

### ఆర్ఎస్ఎస్ డైరెక్షన్ లో అంబానీ, ఆదానీ తయారుచేసిన బడ్జెట్

### బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలం

### కష్టజీవులకు వ్యతిరేఖం

సంగెం / ఫిబ్రవరి 03 (మేజర్ న్యూస్ సూర్య )బిజెపి యేతర రాష్ట్రాలకు బడ్జెట్లో వివక్షత చూపుతూ సమైక్య స్ఫూర్తి కి విరుద్ధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి అన్నారు.కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు నిధుల కేటాయింపులో మొండి చేయి, కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సోమవారం సంగెం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం అధ్యక్షులు మాధవరెడ్డి మాట్లాడుతూకేవలం రాజకీయాల లబ్ధితోనే రాష్ట్రాలను నిర్లక్ష్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొట్టేలా రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని, బిజెపి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు.2028 లో డి లిమిటేషన్ జనాభా ప్రాతిపదికన చేస్తామని కేంద్రం అంటుందని,దానితో దక్షిణ భారత రాష్ట్రాలకు అన్యాయం జరగబోతుందని అన్నారు. రాష్ట్ర వనరుల నుండి వచ్చే ఆదాయం 60% బడ్జెట్ కేటాయింపులు చేయాలి, దానికి విరుద్ధంగా 6శాతం కూడా ఇవ్వడం లేదన్నారు.దేశాన్ని పాలించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని కులగనునకు వ్యతిరేకం బీజేపీ అని, కులగణన చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.తెలంగాణ ప్రాంత బిజెపి మంత్రులు, ఎమ్మెల్యేలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే రాజీనామా చేసి నిరసన తెలుపాలని డిమాండ్ చేశారు.

విభజన హామీల పట్ల నిర్లక్ష్యం, తెలంగాణ పట్ల అన్యాయాన్ని ప్రశ్నించాల్సిన అవసరం మనందరిపై ఉందని,ఇందిరమ్మ ఇండ్లు అని పేరు పెడితే కేంద్రం నిధులు ఇవ్వమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అంటున్నారని, ఎవరి జాగీర్ అని ప్రశ్నించారు. ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ పాలనలో ప్రతి పౌరునికి హక్కులు కల్పించడమే కాకుండా గరీబటావో నినాదంతో పేదల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేశమని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు,హామీలను అమలు చేస్తూ అనేక అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నామని, ఇచ్చిన మాట నిలబెట్టుకునేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ సందర్భంగా పరకాల అధికార ప్రతినిధి జనగాం రమేష్ మాట్లాడుతూ....బిజెపి అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, గత 10 సంవత్సరాల నుండి ప్రజలకు మొండి చేయి చూపాలని అన్నారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాలలో 7 లక్షల కోట్లు అప్పుచేసి ప్రజల నెత్తిన భారం మోపిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒకసారి చూపుతోందని, బడ్జెట్లో కేటాయింపులు చేయలేదన్నారు.బిజెపి చేస్తున్న అన్యాయాన్ని ప్రజలందరిలోకి తీసుకెళ్లాలని పిలునిచ్చారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిజెపి మేలుతో రాష్ట్రాల పట్ల ఈ విధంగానే వివక్ష చూపిస్తే రాబోయే ఎన్నికల్లో బిజెపిని ప్రజలు ఇంటికి పంపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి, మెట్టుపల్లి రమేష్ మడతా కేశవులు వర్కింగ్ ప్రసిడెంట్ సంధ్యా మహిళా అధ్యక్షులు అప్పల కవిత బ్లాక్ కాంగ్రెస్ మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు యూత్ అధ్యక్షులు డాక్టర్ రమేష్ నాయక్ ఆగపాటి రాజు ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిసాంబయ్య హరిబాబు మాజీ సర్పంచ్ లు ఇండ్ల రవి పోతుల ప్రభాకర్ మీసా రమేష్ మాదినేని రాంరెడ్డి పి ఎ సి ఎస్ చైర్మన్ బొమ్మల రమేష్ బండి రాధిక మైనార్టీ సెల్ ఎండీ పాషా తదితరులు పాల్గొన్నారు.